## భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లండ్ జట్టు

భారత్‌తో జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్ట్ సిరీస్‌లోని మొదటి మ్యాచ్ కోసం ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ (ఈసీబీ) తమ జట్టును ప్రకటించింది. గురువారం వెల్లడించిన ఈ 14 మంది సభ్యుల ఇంగ్లండ్ టెస్టు జట్టుకు ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ జామీ ఓవర్టన్ పునరాగమనం చేశాడు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## బెంగళూరు తొక్కిసలాట

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది.


సూర్యాపేట | శుక్రవారం | 06-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:89 | పేజీలు: 4 | వెల: రూ.1/-


24 గంటల్లో 564

# కొత్త కేసులు..

**మళ్లీ కరోనా కలకలం...ఏడుగురి మృతి**

- భారత్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కు చేరిక
- కేరళలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు



న్యూఢిల్లీ,జూన్5,(నిజం చెపుతాం) దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ముర్షిదాబాద్

# బోర్డర్‌లో టెన్షన్..

- పశ్చిమ బెంగాల్ సరిహద్దులో బీఎస్ఎఫ్ జవాన్‌ను కిడ్నాప్
- చొరబాటును అడ్డుకోబోయిన సైనికుడిపై దాడి, అపహరణ
- కొన్ని గంటల నిర్బంధం తర్వాత జవాన్ విడుదల



జూన్5,(నిజం చెపుతాం) పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో భారత్-బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌కు చెందిన కొందరు దుండగులు భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్‌ను అపహరించి, కొన్ని గంటల పాటు బందీగా ఉంచుకున్నారు.

తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్

# అధికారుల బదిలీ

- పోలీస్ అకాడమి డైరెక్టర్‌గా అభిలాష బిస్త్
- మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా
- ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా కొనసాగనున్న శిఖా గోయల్






మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర

# పరిణామాలు తప్పవు

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్**

- హైదరాబాద్ గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమం
- మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి
- భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు ధరించాల్సి వస్తుందని ఆవేదన

హైదరాబాద్,జూన్5,(నిజం చెపుతాం) ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడంపై నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో విఫలమైతే మానవాళి అనేక రకాల నూతన వ్యాధుల బారిన పడుతుందని అన్నారు.

గో సంరక్షణపై ప్రత్యేక

# శ్రద్ధ పెట్టాలి..

- గోవులను పవిత్రంగా భావించే మన సంస్కృతిని కాపాడుకోవాలి
- గోవధ చట్టరీత్యా నేరం, దాన్ని అరికట్టాలి
- బక్రీద్ సందర్భంగా అక్రమ రవాణా జరగకుండా చూడాలి
- అధికారుల చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్న పవన్



మంత్రి కొండా

# సురేఖకు స్వల్ప అస్వస్థత


- సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ
- వెంటనే ఆహారం అందించడంతో కోలుకున్న కొండా సురేఖ
- మంత్రిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు



గుంటూరులో 27 నుండి 29 వరకు

# ఏఐ హ్యాకథాన్

- 27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజనీర్లకు భాగస్వామ్యం
- పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు




ఛత్తీస్‌గఢ్‌లో భీకర

# ఎన్‌కౌంటర్...

**- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ హతం**

- సుధాకర్ తలపై రూ. కోటి రివార్డు
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో మోస్ట్ వాంటెడ్
- కొనసాగుతున్న భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్
- ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యుల హతం



జూన్5,(నిజం చెపుతాం) మావోయిస్టు పార్టీకి మరో తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రశ్రేణి నాయకుల్లో ఒకరైన, కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ సుధాకర్, భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు.

లాభాల్లో ముగిసిన

# స్టాక్ మార్కెట్లు

- రేపో రేటుపై ప్రకటన చేయనున్న రిజర్వ్ బ్యాంకు
- మార్కెట్లో సానుకూల స్పందన
- సెన్సెక్స్ 443 పాయింట్లు ప్లస్.. నిఫ్టీ కూడా లాభాల్లోనే
- పెట్టుబడిదారుల్లో రెపో రేటు తగ్గింపుపై ఆశలు.. సూచీల పరుగులు
- మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కొనుగోళ్ల జోరు



రాష్ట్రంలో విచిత్ర

# వాతావరణం..

- రాష్ట్రంలో రుతుపవనాలకు అకాల విరామం
- కొన్నిచోట్ల 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
- జూన్ 10 తర్వాతే రుతుపవనాల్లో కదలిక
- రానున్న రెండు మూడు రోజులు వేడి వాతావరణమే
- అక్కడక్కడా ఈదురుగాలులతో వానలు



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో

# యువకుడి మృతి

- స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్
- తెలంగాణ ప్రభుత్వానికి, డీజీపీకి నోటీసులు జారీ
- పోలీసుల వేధింపులే మృతికి కారణమని మీడియా కథనాల ప్రస్తావన
- రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన మంత్రి పొన్నం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో విఫలమైతే మానవాళి అనేక రకాల నూతన వ్యాధుల బారిన పడుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, మొక్కలు నాటడాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలమని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన తెలిపారు. పర్యావరణ హిత చర్యలకు ప్రతి పౌరుడు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## పశ్చిమ బెంగాల్ సరిహద్దులో బీఎస్ఎఫ్ జవాన్‌ను కిడ్నాప్

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా పరిధిలో ఈ ఘటన జరిగింది. నుర్పుర్ జిల్లాలోని సుతిర బీఎస్ఎఫ్ క్యాంప్ సమీపంలోని చాందినీచౌక్ వద్ద ఈ తెల్లవారుజామున ఈ అపహరణ యత్నం చోటుచేసుకుంది. కథాలియా అనే గ్రామం వద్ద బంగ్లాదేశ్ వైపు నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా భారత భూభాగంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తుండగా విధుల్లో ఉన్న బీఎస్ఎఫ్ జవాన్ వారిని గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రెచ్చిపోయిన దుండగులు జవాన్‌పై దాడి చేసి, బలవంతంగా తమతో పాటు బంగ్లాదేశ్ భూభాగంలోకి తీసుకెళ్లారు. దుండగులు బంగ్లాదేశ్‌లోని చపాయ్ నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన వారని బీఎస్ఎఫ్ వర్గాలు భావిస్తున్నాయి.బీఎస్ఎఫ్ స్పందన.. జవాన్ విడుదలతమ జవాన్ అపహరణకు గురైనట్టు తెలియగానే బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. “మా జవాన్‌ను బంగ్లాదేశ్ జాతీయులు కిడ్నాప్ చేసి కొన్ని గంటల పాటు నిర్బంధించారు. ఈ విషయాన్ని వెంటనే ‘బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్’ (బీజీబీ) అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి సత్వర జోక్యంతో కొన్ని గంటల్లోనే మా జవాన్‌ను విడిచిపెట్టారు. ప్రస్తుతం అతను క్షేమంగా ఉన్నాడు” అని సౌత్ బెంగాల్ ఫ్రంటియర్ బీఎస్ఎఫ్ ప్తినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు.వైరల్ వీడియో.. దర్యాప్తు ముమ్మరంబీఎస్ఎఫ్ జవాన్‌ను అరటి చెట్టుకు కట్టేసి ఉన్నట్లుగా చెబుతున్న ధ్రువీకరించని వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ కిడ్నాప్ ఘటనపై బీఎస్ఎఫ్ ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. అదే సమయంలో సరిహద్దు భద్రతా ఏర్పాట్లు, తమ సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో ఏవైనా లోపాలున్నాయా అనే కోణంలో కూడా బీఎస్ఎఫ్ అధికారులు సమీక్ష జరుపుతున్నారు.

## తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీ

తెలంగాణ ప్రభుత్వం ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా, చార్మినార్ రేంజ్ డీఐజీగా తఫ్సీర్ ఇక్బాల్ నియమితులయ్యారు. శిఖా గోయల్ ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. మెదక్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా చైతన్యకుమార్ బదిలీ అయ్యారు.

## ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్... డీటెయిల్స్ ఇవిగో!

ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు (%ూ×%) సాంకేతికతతో పోలీసింగ్‌లో నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 27 నుండి 29 వరకు గుంటూరులో ఏఐ హ్యాకథాన్ నిర్వహించనుంది.ఈ కార్యక్రమాన్ని 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరులోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో యువతరం తమదైన చొరవ చూపనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సమన్వయంతో నిర్వహించే ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం కల్పించారు.దీంతో యువ ఇంజినీర్లు ఇందుకు సంబంధించి వర్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, కృత్రిమ మేధ ఉపయోగాలు, పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలపై గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు వివరించారు.

## సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం నాడు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె, సమావేశం ప్రారంభానికి ముందే కళ్లు తిరిగి పడిపోయారు. ఈ ఘటనతో సచివాలయ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే, మంత్రి కొండా సురేఖ ఉదయం నుంచి ఎలాంటి ఆహారం తీసుకోలేదని తెలిసింది. ఈ కారణంగానే ఆమె అస్వస్థతకు లోనై, సచివాలయంలోని తన ఛాంబర్ వద్దకు వెళుతుండగా సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయని తెలిసింది. వెంటనే అప్రమత్తమైన మంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు.ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఛత్తీస్ గఢ్ లో భీకర ఎన్‌కౌంటర్... మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు హతమైన నెల రోజుల వ్యవధిలోనే ఈ ఘటన జరగడం గమనార్హం.ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ప్రాంతంలో మావోయిస్టు సీనియర్ నాయకులు సమావేశమయ్యారన్న కచ్చితమైన సమాచారంతో భద్రతా దళాలు రంగంలోకి దిగాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) దళాలు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో, గురువారం తెల్లవారుజామున మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య భీకరమైన కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సుధాకర్ మరణించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సుధాకర్... మావోయిస్టు వర్గాల్లో గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ, రామరాజు, సోమన్న వంటి అనేక మారుపేర్లతో సుపరిచితుడు. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలు గ్రామం. గత నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో చురుగ్గా పనిచేస్తున్న సుధాకర్‌పై ప్రభుత్వం రూ. కోటి రివార్డు ప్రకటించింది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో కూడా ఆయన పాల్గొన్నారు.జాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్ ఘటనను ధృవీకరించారు. అయితే, సుధాకర్ మృతికి సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం బీజాపూర్ అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.గత ఆరు నెలల కాలంలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు కీలక నాయకులను భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ చేయడం, మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా పరిగణిస్తున్నారు. మూడు వారాల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద ఎదురుదెబ్బ.ఇదే ప్రాంతంలో మరికొందరు మావోయిస్టు అగ్రనేతలు!ఇదే ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ సీనియర్ లీడర్ పాపారావు కూడా ఉన్నట్లు తమకు సమాచారం అందిందని బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశ్... మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లోని కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్నాడని, ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్రంలో నిపుణుడని, ఐఈడీ దాడులతో సహా అనేక హింసాత్మక ఘటనల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడని, అతడిపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. అయితే, వీరిద్దరి ఆచూకీకి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. భద్రతా దళాలు ఆ ప్రాంతంలో తమ గాలింపును ముమ్మరం చేశాయి.

# దేశంలో కరోనా వైరస్ కేసులు

దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది, మరణాలు కూడా నమోదవుతున్నాయి.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం... నిన్నటి వరకు 4,302గా ఉన్న యాక్టివ్ కేసుల సంఖ్య, ఈరోజు 4,866కు చేరింది. కేవలం 24 గంటల వ్యవధిలో 564 కొత్త కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇదే సమయంలో గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా ఏడుగురు కోవిడ్ కారణంగా మరణించారు. మృతుల్లో ఢిల్లీకి చెందిన ఐదు నెలల చిన్నారి కూడా ఉండటం తీవ్ర విచారకరం. ఆ చిన్నారికి ముందే శ్వాసకోశ సమస్యలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఆరుగురు మృతులు వృద్ధులు కాగా, వీరు మధుమేహం, అధిక రక్తపోటు, న్యూమోనియా వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని సమాచారం. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో ఇద్దరు చనిపోయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (562), పశ్చిమ బెంగాల్ (538), మహారాష్ట్ర (526), గుజరాత్ (508) రాష్ట్రాలు నిలిచాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఒక్కరోజే 105 కొత్త కేసులు వెలుగుచూడటం గమనార్హం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తం 44 కోవిడ్ సంబంధిత మరణాలు నమోదయ్యాయని, వీరిలో ఎక్కువ మంది ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారేనని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో చాలా వరకు స్వల్ప లక్షణాలతో ఉన్నాయని, బాధితులు హోమ్ కేర్‌లోనే కోలుకుంటున్నారని ఆరోగ్య అధికారులు చెబుతున్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు రద్దీ ప్రదేశాలకు వెళ్లవద్దని సూచించారు. శ్వాసకోశ సంబంధిత లక్షణాలు కనిపిస్తే, పరిస్థితిని గమనిస్తూ, లక్షణాలు తీవ్రమైతే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని కోరారు. తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అధికారిక సమాచార వనరులపైనే ఆధారపడాలని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రంలో విచిత్ర వాతావరణం..

రాష్ట్రంలో వాతావరణం చిత్రవిచిత్రంగా మారింది. అందరూ ఊహించిన దానికంటే కాస్త ముందుగానే పలకరించిన నైరుతి రుతుపవనాలు ఒక్కసారిగా నెమ్మదించాయి. దీంతో ఆశించిన వర్షాలకు బ్రేక్ పడగా, మళ్లీ వేసవి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. పగటిపూట ఎండల తీవ్రత పెరగడంతో పాటు, సాయంత్రం వేళల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తూ వాతావరణ అనిశ్చితి నెలకొంది.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 38 నుంచి 40 డిగ్రీల సెల్సియస్ వరకు చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ తర్వాతే రుతుపవనాల్లో మళ్లీ కదలిక వచ్చి, అవి చురుగ్గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.రానున్న రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వేడి వాతావరణమే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ రోజుల్లో పగటి ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే, రుతుపవనాలు విస్తరించే క్రమంలో ఇలా మధ్యమధ్యలో కొన్ని రోజుల పాటు విరామం తీసుకోవడం అనేది సాధారణ ప్రక్రియేనని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాతావరణ శాఖ నిపుణులు వివరిస్తున్నారు.ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల కారణంగా పగటివేళల్లో ఉక్కపోత, రాత్రివేళల్లో తేలికపాటి చల్లదనం, సాయంత్రం వేళల్లో అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జూన్ రెండో వారం నుంచి వర్షాలు పుంజుకుని, వ్యవసాయ పనులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బక్రీద్ వేళ కొందరు గోవులను దొంగ చాటుగా కబేళాలకు తరలించే అవకాశం ఉంది

గోవులను సంరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గోవులను పవిత్రంగా ఆరాధించే గొప్ప సంస్కృతి మన సమాజంలో ఉందని, అటువంటి గోమాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. చట్టాలు కూడా గోవధను ఏమాత్రం అంగీకరించవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేశారు. “గోమాతల సంరక్షణ కోసం ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికార యంత్రాంగానికి ప్రజల నుంచి పూర్తి సహకారం అందాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి” అని తెలిపారు. గో సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ దీన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో, కొందరు వ్యక్తులు గోవులను అక్రమంగా, దొంగచాటుగా కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టేందుకు అధికారులు ఇప్పటికే పలు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ చర్యలకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోవుల అక్రమ రవాణా లేదా వధకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు.

# ఆర్బీఐ కీలక నిర్ణయానికి ముందు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) రెపో రేటుపై కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నాడు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించినప్పటికీ, సానుకూల సంకేతాలతో సూచీలు ముందుకు సాగాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 443.79 పాయింట్లు (0.55 శాతం) లాభపడి 81,442.04 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 130.70 పాయింట్లు (0.53 శాతం) వృద్ధి చెంది 24,750.90 వద్ద ముగిసింది. లార్జ్‌క్యాప్ షేర్లతో పాటు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 378.35 పాయింట్లు (0.65 శాతం) పెరిగి 58,303 వద్దకు చేరగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 175.50 పాయింట్లు (0.96 శాతం) లాభపడి 18,432.60 వద్ద నిలిచింది.రేపు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఎంపీసీ నిర్ణయాలను వెల్లడించనున్నారు. నిపుణుల అంచనాల ప్రకారం, కేంద్ర బ్యాంక్ ఈసారి రెపో రేటును 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని తెలుస్తోంది.రంగాల వారీగా చూస్తే, ఐటీ, ఆర్థిక సేవలు, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్స్, రియల్టీ, ఎనర్జీ షేర్లు లాభాల్లో ముగియగా, ఆటో, పీఎస్‌యూ బ్యాంకులు, మీడియా, ప్రైవేట్ బ్యాంకుల షేర్లు నష్టాలను చవిచూశాయి.ఆషికా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీకి చెందిన సుందర్ కేవత్ మాట్లాడుతూ, “ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన నిర్ణయానికి ముందు ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ఉండటంతో నిఫ్టీ ఒడిదొడుకుల మధ్య ట్రేడ్ అయింది” అని తెలిపారు. అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ తగ్గడం, అమెరికా డాలర్ బలహీనపడటం భారత ఈక్విటీలకు కొంత మద్దతునిచ్చాయని, అయితే అమెరికా–చైనా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ సెంటిమెంట్ ఇంకా అప్రమత్తంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.డైలీ చార్టులో గోల్డెన్ క్రాసోవర్ కనిపిస్తోందని, ఇది స్వల్పకాలంలో బలమైన అప్‌ట్రెండ్‌కు సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన రూపక్ దే మాట్లాడుతూ, “24,500 వద్ద నిఫ్టీకి మద్దతు కొనసాగుతోంది. ఈ స్థాయి కంటే దిగువకు పడిపోతే తప్ప, తీవ్రమైన కరెక్షన్ వచ్చే అవకాశం లేదు. దీనికి విరుద్ధంగా, సమీప భవిష్యత్తులో స్థిరమైన లేదా వేగవంతమైన రికవరీ సాధ్యమే” అని వివరించారు.

# పీఎస్ లో యువకుడి మృతి: తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ దురదృష్టకర సంఘటనకు సంబంధించి మీడియాలో వెలువడిన కథనాలను సుమోటోగా స్వీకరించిన కమిషన్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.పోలీసుల వేధింపుల కారణంగానే ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లుగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీని ఆదేశించింది.ఈ నోటీసులకు రెండు వారాల్లోగా స్పందించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్పష్టం చేసింది. యువకుడి మృతికి దారితీసిన పరిస్థితులు, పోలీసులపై వచ్చిన ఆరోపణలపైన లోతైన విచారణ జరిపి, వాస్తవాలను నివేదించాలని కోరింది.

# శేషగిరి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజస్

ఆలేరు జూన్ 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భానూరి శేషగిరిరావు బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాదులోని సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో మరణించడం జరిగింది.గురువారం నాడు ఆలేరు లోని అతని నివాసంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు శేషగిరిరావు పార్థివదేహానికి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఎ.ఎజాజ్,ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు నీలం వెంకటస్వామి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెస్ విజయకుమార్,మాజీ ఎంపీటీసీ ఎండి.జైనుద్దీన్,ముదిగొండ శ్రీకాంత్,కాసుల భాస్కర్,నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి,దోనకొండ



కృష్ణ,శ్రీను,ఎండి.బాబా మొదలగు వారు పాల్గొన్నారు.

# శాయిగూడం నూతన కార్యదర్శికి సన్మానం చేసిన గ్రామస్తులు

ఆలేరు జూన్ 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా కోటగిరి ప్రత్యూష బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నూతన కార్యదర్శి ప్రత్యూష ను శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికను అందించజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్,ఉపాధ్యక్షుడు ఇంజరాజు,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి,అంజద్,ముద్దేపాక శీను,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపు మహేందర్ రెడ్డి,ముద్దెపాక లక్ష్మయ్య,భీమగాని నరసింహులు,చింతకాయల అంజయ్య,బండి శ్రీనివాస్,బొప్పాపురం వెంకటేష్,సంగీ స్వామి,బొడ్డు



మహేందర్,అల్వాల బాలకృష్ణ,ముద్దేపాక దయాకర్,ముద్దేపాక సురేష్,కిష్టయ్య,కట్టెగుమ్మల సిద్ధారెడ్డి,అలవాల చంటి,పిల్లిట్ల సురేష్,ఉప్పలయ్య,రాంనర్సయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన

**- ప్రతి రైతు విత్తనాలు కొనే ముందు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలి**

**- దళారులను నమ్మి మోసపోవద్దు మండల వ్యవసాయ అధికారి సరస్వతి పద్మజ**

మునుగోడు జూన్ 05 (నిజం న్యూస్): మునుగోడు మండలం పలివెల గ్రామం రైతువేదిక లో పంట మార్పిడి విధానంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి సరస్వతీ పద్మజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడి చేసినట్లయితే భూమి సారవంతం అవుతుంది, పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది అని తెలియచేశారు. రైతులు పత్తి విత్తనాలు కొనేముందు తీసుకోవలసిన జాగ్రత్తల పైన రైతులకు అవగాహన కల్పించడమైనది. ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని బిల్లులపై ముద్రించిన వివరాలు విత్తన ప్యాకెట్ పైన ముద్రించినవా లేదా చూసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. మరియు మంచి వర్షాలు పడిన తర్వాత భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని తొందరపడి విత్తనాలు విత్తుకోకూడదు అని తెలియ



చేసినారు. మరియు భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు రైతు పట్టా పాస్ బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు నెంబర్ తో పాటు ఆధార్కు లింకు ఉన్న ఫోన్ నెంబరును వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్ వద్దకు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను అన్నారు. సేంద్రియ వ్యవసాయం చేసుకుని ప్రతి రైతు వారి ఆరోగ్యం కాపాడుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు...

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో "ప్రపంచ పర్యావరణ దినోత్సవం"సందర్భంగా మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ కే. నర్సింహారెడ్డి

చౌటుప్పల్,జూన్5 (నిజం చెపుతాం): మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల నగరంగా అభివృద్ధి చేయుటకై రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జులై 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20వ వార్డు తంగడపల్లి రోడ్డు లో గల నాగులకుంట వద్ద మరియు 19వ వార్డులోని చౌటుప్పల్ చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ కే.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.నాగులకుంటలో గల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,5వ



వార్డు మాజీ కౌన్సిలర్ పోలోజు వనజ-అనిల్,ఏఎంసి డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**- పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం**

**- సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పూర్వ రామ రెవెన్యూ అధికారులు.**

ఆలేరు జూన్ 5 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ అన్నారు.రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు.జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగా,తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చి రెడ్డి మరియు పూర్వ గ్రామ రెవెన్యూ అధికారు ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక



ఉపేందర్ రావు తో ఇదంతా సాధ్యమైందన్నారు.జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది.భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని,భూ భారతిపై భూ యజమానులకు,రైతులకు,ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు.

# చౌటుప్పల్ మండలం కేంద్రంలో శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం ప్రారంభోత్సవం

చౌటుప్పల్ జూన్5 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రైతులకు సేవ చేయాలన్న ముఖ్య ఉద్దేశంతో... శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని గురువారం ప్రారంభించారు.దుకాణ నిర్వాహకులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. చౌటుప్పల్ మరియు చుట్టుపక్కల మండలాల రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు పురుగుల మందులు అందజేయాలని, లాభాపెక్షా లేకుండా రైతులకు సేవ చేయాలని దృక్పథంతో ఈ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.రైతులు ఈ యొక్క షాప్ కు విచ్చేసి మావద్ద లభ్యమైన విత్తనాలు,పురుగుల మందులు ఖరీదు చేసుకొని మంచి పంట రాబడి సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా



షరీఫ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,ఏఎంసి డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్ గౌడ్,వ్యాపారవేత్తలు కామిశెట్టి భాస్కర్,పస్తం గంగారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యావరణ దినోత్సవం

మునుగోడు జూన్ 05 (నిజం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మదా, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, దళిత మోర్చా మండల పార్టీ ఉపాధ్యక్షులు పెరమండ్ల రాము, ఏఎన్ఎం లు ధనమ్మ, అరుణ, నారగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు...



# రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- రైతుల అర్జీలను రెవెన్యూ సిబ్బంది త్వరగా పరిష్కరించాలి - తహసిల్దార్ అంబటి ఆంజనేయులు.**

డిండి జూన్ 05 నిజంచెపుతాం :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణా రాష్ట్రంలో భూభారతి చట్టంను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిండి మండల తహసిల్దార్ మండలపరిధిలోని బొల్లనపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజలకు (రైతులకు) వివరించారు. రైతులకు తమ భూ సమస్యలను గ్రామ సదస్సులలో అర్జీలు అందించే రెవెన్యూ సదస్సులను వివరించి పరిష్కరించే విధంగా ఏర్పాటు చేస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సదస్సులో ప్రజల అర్జీలు రెవెన్యూ యంత్రాంగం తీసుకుంటున్న జాగ్రత్తలను పరిష్కారం



చూపేవిధానాలను వివరించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ అంబటి ఆంజనేయులు తో పాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

చౌటుప్పల్,జూన్5 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట గ్రామానికి చెందిన పడాల వెంకటేశ్వరరావు(50)చౌటుప్పల్ పట్టణంలోని శాంతినగర్ లో గత కొన్ని నెలలు గా నివాసం ఉంటూ, చిట్యాల మండలం గుండ్రంపల్లి దగ్గరలో గల శ్రీపతి ఫార్మా లిమిటెడ్ కంపెనీలో ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. మృతుని స్నేహితుడైన గుగ్గిలపు ప్రభాకర్ మృతుని భార్య పడాల పద్మావతికి ఫోన్ చేసి నీ భర్త వాంతులు, విరోచనాలతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడని తెలుపాడని,అనారోగ్య కారణంగా జులై 5 గురువారం ఉదయం6:30 గంటల సమయంలో చికిత్స నిమిత్తం ప్రైవేట్ వాహనంలో అతన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి అతడు అప్పటికే చనిపోయాడు అని చెప్పాడు.తేదీ5న అతడి భార్య పడాల పద్మావతి ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యాదవ రెడ్డి తెలిపారు.

# సీఎం సభకి ఏర్పాట్లు పూర్తి...





తుర్కపల్లి, జూన్ 05(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా,తుర్కపల్లి మండలం, తిరుమలపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. నియోజకవర్గం కి రూ.15 వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అనంతరం అక్కడే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. 20 ఎకరాల స్థలంలో సభ ప్రాంగణం ఏర్పాటు చేసినట్లు, మరియు పార్కింగ్ హెలిప్యాడ్ కోసం మరో 20 ఎకరాలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ బహిరంగ సభ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు షాదీ ముబారక్ అలాగే రేషన్ కార్డ్ లబ్ధిదారులు అందరికీ మంజూరి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సభ జిల్లా కలెక్టర్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,డీ ఈ,ఎస్ ఈ నలుగురు అధికారుల పర్యవేక్షణలో సభ నడుస్తున్నట్టు సమాచారం .వర్షాకాలం కావడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు రైన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేశారు మధ్యలో బహిరంగ సభకు విచ్చేసిన ప్రజలు వీక్షించేలా రెండు పెద్దవి,రెండు చిన్నవి ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు.స్టేజి పైన 100 మంది వీఐపీలు కూర్చున్నందుకు ఏర్పాటు చేశారు. ఈ భారీ బహిరంగ పోలీస్ అక్క భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఐదుగురు డీసీపీలు,12 మంది అదనపు డీసీపీలు, 20 మంది ఏసీపీలు, సీఐ లు 50 మంది,150 ఎస్ ఐ లు సివిల్, ట్రాఫిక్, సీఆర్పీఎఫ్ సహా 1500 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి 3 గంటల5 నిమిషాలకు హెలికాప్టర్లో సభా స్థలానికి చేరుకుంటారని,3 గంటల7 నిమిషాలకు సీఎంకు అర్చకులు పూర్ణాహుతితో స్వాగం పలుకుతారని, 3 గంటల 20 నిమిషాలకు నుంచి 3 గంటల 28 నిమిషాల వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు 3: 30 నిమిషాలకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్వాగత ఉపన్యాసం చేస్తారు.3 గంటల 45 నిమిషాలకు మంత్రుల ప్రసంగం,4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు

# బీసీ సంక్షేమ సంఘం 27వ వార్డు మహిళా అధ్యక్షురాలు నియామకం



హుజూర్ నగర్ జూన్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని 27 వార్డు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా రావినూతల ఇందిరమ్మ ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు గురువారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మహిళలకు కేటాయించే రిజర్వేషన్ లో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని గ్రామీణ ప్రాంతాల్లో బీసీ మహిళ చైతన్య పరుస్తూ ఒక బలమైన శక్తిగా మహిళలు ఎదగాలన్నారు. దానిలో భాగంగానే హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో వార్డు మహిళ అధ్యక్షులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షురాలు గూడపు దీప, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, చిలక రాజు అజయ్ కుమార్, వార్డు అధ్యక్షులు బండి నాగేశ్వరరావు,యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, వేముల అఖిల్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, వెంకటరత్నం, క్రాంతి కుమార్, బ్రహ్మచారి, కర్నేకృష్ణ వై లింగరాజు ,వెంకటరమణ, రాగి రాజశేఖర్ ,ఓరుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోలో మొక్కలు నాటుతున్న లయ న్స్ క్లబ్ సభ్యులు**



నేరేడుచర్ల, జూన్ 5(నిజం చెపుతాం న్యూస్):లయన్ క్లబ్ ఆధ్వర్యంలో : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి యూసుఫ్, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, శ్రీను, ఏసు, ప్రదీప్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- తహసీల్దార్ సైదులు.**




నేరేడుచర్ల, జూన్ 5(నిజం చెపుతాం న్యూస్ : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సురిగి సైదులు సూచించారు.గురువారం మండలంలోని జానల్ దిన్న గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, వీటి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. భూమికి సంబంధించిన ఏ సమస్య ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మౌనిక ఆర్ఐ సిహెచ్ నరసయ్య , భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ గణేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాము, తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# చెరువు కట్టను తోడేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి





**- పాత నేరేడుచర్ల చెరువు కట్టను అక్రమంగా తోడేస్తుండగా అడ్డుకుంటున్న**
**- చెరువు సంఘం ఛైర్మన్ పేరబోయిన వీరయ్య**
**- చెరువు కట్టను తోడేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.**

నేరేడుచర్ల, జూన్ 5 /నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు కట్టను తోడేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య డిమాడ్ చేశారు. గురువారం చెరువు కట్ట మట్టిని జేసీబీ సహకారంతో లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తుండగా వెళ్లి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 640లో 77.22 ఏకరాల విస్తీర్ణం గల చెరువును చాలా వరకు చుట్టూత రైతులు ఆక్రమించుకోగా ప్రస్తుతం 40 ఏకరాలు కూడాలేదని ఆరోపించారు. గతంలో ఇదే విధంగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకొని అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. అదే అలుసుగా తీసుకున్న కొంత మంది మట్టి వ్యాపారులు ఇప్పుడు మరోసారి ఏకంగా చెరువు కట్టను తోడేస్తూ మట్టిని తరలించకపోయి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. వర్షాకాలం చెరువు నిండితే కట్టబలహీన పడి తెగిపోయి ప్రమాదం సంభవించే అవకాశం ఉ ందని, అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోని చెరువును కాపాడాలని కోరారు. ఎ

# తాటి చెట్టుపై నుంచి పడిన వ్యక్తి బొమ్మగాని వెంకన్న గౌడ్ గాయాలు



నేరేడుచర్ల, జూన్ 5 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల గ్రామానికి చెందిన వెంకన్న గౌడ్ తాటి చెట్టుపై నుంచి జారి పడిన వ్యక్తికి గాయలైన సంఘటన గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాత నేరేడుచర్లకు చెందిన బొమ్మగాని వెంకన్న(65) కల్లు గీయడం కోసం తెల్లవారుజామున తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి కిందపడి గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి ప్రాణాపాయం లేదని కుటుంభబ సభ్యులు తెలిపారు.

# గొర్రె వీరబాబు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ సభ్యులు



హుజూర్ నగర్ జూన్ 5 నిజం చెపుతాం న్యూస్ సభ్యులుమానవత్వం చాటుకున్న రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు కొన్ని రోజుల కింద మృతి చెందిన తోటి ఆటో కార్మికుని కుటుంబానికి అండగా ఉంటామని చెబుతూ మా వంతు ఆర్థిక సహాయం గొర్రె వీరబాబు / భార్య వీర కుమారికి నగదు అందజేశార హుజూర్ నగర్ టు మట్టపల్లి రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కార్మికులు మృతి చెందిన తోటి ఆటో యూనియన్ కార్మికునికి ఆర్థిక సహాయం అందించిన ఆటో అన్నలు రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ తిలక్ నగర్ 14 వార్డుకు చెందిన ఆటో కార్మికుడు గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. దాంతో రాజీవ్ గాంధీ మట్టపల్లి ఆటో యూనియన్ కార్మికులు తమవంతుగా 50,016 రూపాయలు మరియు 25 కేజీలు బియ్యం హార్థిక సహాయం అందించడం జరిగిందిఅదేవిధంగా అందరితో కలుగలుపుగా ఉంటూ అనారోగ్యంతో గొర్రె వీరబాబు మరణించడం తీరని లోటు అని అన్నారు. ఆటో యూనియన్ లో ఎవరికీ ఏమి జరిగినా గత సంవత్సరాల కాలం నుంచి చాలామంది ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించాము. అదేవిధంగా వీరబాబు కుటుంబానికి కూడా ఆటో యూనియన్ ఎప్పుడు అండగా ఉంటదని చెబుతూ మరి 50.016 రూపాయలుమరియు 25 కేజీలబియ్యం ఆర్థిక సహాయఅందించడం జరిగిందని హుస్సేన్ అన్నారుఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కార్మికులు కమిటీ సభ్యులు రెడపంగు రాము ఉపాధ్యక్షులు, మునగ సైదులు కోశాధికారి, జక్కుల శీను ఆర్గనైజర్ సెక్రెటరీ డి ఎస్ ఆర్ ట్రస్ట్ చేర్మన్ దగ్గుపాటి బాబురావు, ఆటో యూనియన్, సభ్యులు, కస్తాల రవి, పులిపాటి నాగరాజు, రాతికింది వెంకటరమణ, రాతికింది నరసింహారావు, డి అనిల్, ఐల ప్రేమ్, ఎస్ కే హుసీన్, ఎస్ కే హబీబ్, ఎస్ డి నిజాముద్దీన్, రాము, ఎస్కే ఖాదర్, రాజేష్ పాస్టర్, ఐత గాని వీరబాబు, సోమగాని నరసింహ, వీరబాబు కుటుంబ సభ్యులు, గొర్రె నరసింహారావు, నాగరాజు, జడ రామారావు, తదితరులు పాల్గొనడం జరిగింది

# మండలం జానల్ దిన్నలో మొక్కలు నాటుతు.

**- పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.**
**- తహసీల్దార్ సైదులు.**



నేరేడుచర్ల, జూన్ 5(నిజం చెపుతాం న్యూస్):పర్యావరణాన్ని పరిరక్షించుకోనే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని గురువారం మండలంలోని జానల్ను గ్రామంలో మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, కాలుష్య నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర నర్సయ్య, కార్యదర్శి వర్య, , హోంగార్డు నాగరాజు, అంగన్వాడీ సిబ్బంది గ్రామ నివాస తక్కెళ్ళ నాగార్జున . పాల్గొన్నారు

# 'శ్రీ చైతన్య విద్యా సంస్థలపై కేసు నమోదు చేయాలి'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 05 (నిజం చెపుతాం):- నిజామాబాద్ లోని శ్రీచైతన్య విద్యా సంస్థలు సీబిఎస్ఈ అనుమతులు లేకుండా బిల్డింగు, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు కల్పించడకుండా అడ్మిషన్లు ప్రారంభించాయని పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ ఆరోపించారు. వెంటనే విద్యా సంస్థలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ డిఈఓ కి గురువారం వినతి పత్రం అందజేశారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు రూ. లక్షల ఫీజు వసూలు చేస్తున్నారని, వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన జర్నలిస్టు వెల్ఫేర్ కమిటీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 05 (నిజం చెపుతాం):- నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను నగరానికి చెందిన జర్నలిస్టు వెల్ఫేర్ కమిటీ సభ్యులు కలిశారు. నగరానికి వచ్చిన కవితను మారుతి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు

# తెలంగాణకు శాపం కానున్న బనకచర్ల'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 05 (నిజం చెపుతాం):- బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు శాపం కానుందని నిజామాబాద్కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జమాల్పూర్ గణేశ్ అన్నారు. హరిదా తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 05 (నిజం చెపుతాం):- తెలుగు భాషను కాపాడుకోవాలని తెలంగాణ రచయితల వేదిక నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ లాల్ అన్నారు. గురువారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పర భాష వ్యామోహం నుంచి బయట పడాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో మాతృ భాషలోనే బోధన జరగాలన్నారు. తెలుగు భాష రక్షణకు సదస్సులు, సెమినార్లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల శేఖర్, ప్రకాశ్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# 15 తులాల బంగారంతో పరార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 05 (నిజం చెపుతాం):- ఆభరణాల తయారీకి ఇచ్చిన 15 తులాల బంగారం తీసుకొని ఓ వర్కర్ పరారైనట్లు ఫిర్యాదు వచ్చిందని నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. కలకత్తాకు చెందిన మహమ్మద్ మజిల్ పదేళ్లుగా నగరంలో బంగారు పని చేస్తున్నారు. అతని వద్ద బాబాన్ హాల్దర్ నాలుగేళ్లుగా పని నేర్చుకుంటున్నాడు. పనిలో భాగంగా మజిల్ ఇచ్చిన 15 తులాల బంగారం తీసుకొని హాల్దర్ పరారయ్యాడు.



# పర్యావరణ దినోత్సవ సందర్బంగా మొక్కలు నాటిన ఎంపీ గోడం నగేష్

ఇచ్చోడ జూన్ 05,(నిజం చెపుతాం న్యూస్ టుడే)ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ గోడం నగేష్ గారు మాట్లాడుతూ బజార్హత్నూర్ మండలంలోని తన సొంత గ్రామమైన జాతర్ల లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మాజీ జెడ్పిటిసి తాటిపల్లి రాజుగారు, సహకార సంఘం చైర్మన్ వెంకన్న, అల్కే గణేష్, సూది నందు, అడ్వకేట్ రాములు, సూది వినాయక్ చంద్రకాంత్ వెంకటస్వామి మాజీ సర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# 20 ఏళ్లుగా రాజకీయం నకిలీ పత్రాలు సృష్టించి..

**- %వీ%ఎస్టి కాదని ఉత్తర్వులు జారీ చేసిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఇచ్చోడ జూన్ 05,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఎస్టీలు కాకపోయినా, నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, ఏకంగా 20 ఏళ్ల రాజకీయం చేసింది ఆ కుటుంబం.. అదిలాబాద్ జిల్లా పిచ్చోడ మేజర్ గ్రామం పంచాయతీలో చౌహాన్ దేవానంద్ ఎస్టీగా నకిలీ ధృవపత్రాలు సృష్టించి 2006 తన పెద్ద కూతురితో పాటు మరో కూతురు వరుసగా రెండు పర్యాలు సర్పంచ్గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2014 లో దేవానంద్ ఎంపీటీసీగా పోటీచేసి వైస్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. బంజారా సేవా సంఘం నాయకులు ఫిబ్రవరి 7న గిరిజన సంక్షేమ శాఖ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు విచారణ చేపట్టారు. దేవన అనుకుందాం లంబాడా కాదని కలెక్టర్కు నివేదిక



కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వు

అందజేశారు. వారి ఎస్టీ జాబితాలో కొనసాగేందుకు అనర్హులని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై అప్పీలుకు వెళ్లేందుకు వారికి 30 రోజుల అవకాశం కల్పించారు. పదవి కాలంలో ఉన్న ఆ కుటుంబం భారీగా బ ˏ ˇ ా వ ు ు ల న ు అక్రమించుకోవడంతో పాటు ఆస్తులు సంపాదించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# వృద్ధ రైతుపై దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్

జన్నారం , జూన్ 05 , (నిజం చెపుతాం న్యూస్): ఖానాపూర్ మండలం పాత ఎల్లపూర్ లో జరిగిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో అధికారులకు తన సమస్య వివరించేందుకు వెళ్లిన వృద్ధ రైతుపై దాడి ప్రజా పాలన పేరిట ప్రభుత్వం చేస్తున్న నియంత పాలనకు నిదర్శమని ఘటనపై స్పందించిన భూక్య జాన్సన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజా పాలన నిజస్వరూపమని నాడు



లగచర్లలో లంబాడి రైతన్నలపై బేడీలు వేసిన కాంగ్రెస్ , నేడు ఖానాపూర్ లో వృద్ధ రైతు మెడలు పట్టి ఈడ్చుకెళ్లిన ఘటనలకు యావత్ తెలంగాణ సమాజం గ్రహిస్తుందని రైతుల గొంతు నొక్కే పాలన ఎన్నటికీ నిలబడదని , ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని యావత్ రైతన్నల గుండెను గాయపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘటనపై రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని భూక్య జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు.

# ప్రోటోకాల్ వ్యవహారంలో..ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

జన్నారం, జూన్ 5 , (నిజం చెపుతాం న్యూస్): ప్రోటోకాల్ వ్యవహారంలో మంచిర్యాల జిల్లా జన్నారం ఇన్చార్జి ఎఫ్డీఓ, జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ కు మెమో జారీ చేస్తూ, జన్నారం ఇన్చార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ను సస్పెండ్ చేస్తూ కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ నేడు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ వైల్డ్ లైఫ్, విజిలెన్స్ పీసీసీఎఫ్ ఎలూసింగ్ మేరు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్ లో పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధి చేయాలని, తదితర అంశాలపై పరిశీలించడానికి ఈనెల 2న జన్నారం విచ్చేశారు.ఈ సందర్భంగా ఆ ముగ్గురు అటవీశాఖ అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు జన్నారం రేంజ్ లోని జన్నారం ఇంచార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.శేషారాంనాయక్ ను సస్పెండ్ చేస్తూ, జన్నారం ఇంచార్జి ఎఫ్డీఓ, జిల్లా అటవీ అధికారి శివ ఆశీస్ సింగ్ కు, తాళ్ల పేట ఫారెస్ట్ రేంజు ఆఫీసర్, జన్నారం ఇన్చార్జి వి.సుష్మారావుకు మెమో జారీ చేస్తూ కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ ఆదేశాలను జారీ చేసినట్లు కవ్వాల టైగర్ రిజర్వ్ ఎఫ్డీపీటీ, మంచిర్యాల సీఎఫ్ శాంతారాం గురువారం ఉదయం తెలిపారు. ఈ మేరకు ఆ ఆదేశాల ప్రతులను జన్నారం ఎఫ్డీఓ, రేంజ్ కార్యాలయానికి పంపినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర వైల్డ్ లైఫ్, విజిలెన్స్ పీసీసీఫ్ ఎలూసింగ్ మేరు ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఎలాంటి ప్రోటోకాల్ పాటించకుండా, రాత్రి స్థానిక



పోలీస్ స్టేషన్ సమీపాన అటవీ ప్రాంతంలో గుట్టపై ఉన్న గెస్ట్ హౌస్ లో భోజన, నీటి సౌకర్యం కల్పించడంలో ఆ ముగ్గురు అటవీ అధికారులు విఫలమయ్యారనే సమాచారం.అందుకు ఆ పీసీసీఎఫ్ మనసులో మదనపడి విచారంతో మంచిర్యాల ఎఫ్డీపీటీ, కవ్వాల టైగర్ రిజర్వ్ సీఎఫ్ శాంతారాంకు, కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నెల రోజుల వ్యవధిలోని జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ లను, ఇన్చార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.శేషరాంనాయక్ ను సస్పెండ్ చేయడం పట్ల అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లలో ఆందోళన, గుబులు మొదలైంది. అటవీశాఖ అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి !

జన్నారం, జూన్ 05, (నిజం చెపుతాం న్యూస్): ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించాలని జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ కోరారు.గురువారం రేంజ్ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పెంచడంలో పర్యావరణానికి , వన్యప్రాణులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.భావితరాలకు మంచి భవిష్యత్తు ఉండాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు.




# పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి...





**- పాఠశాల ప్రారంభం లోనే పంపిణి కొరకు కసరత్తు**
**- ఆకట్టుకునే రీతిలో పాఠ్య పుస్తకాలు**
**- ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా అడుగులు**

తలమడుగు జూన్ 05 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల ప్రారంభానికి ముందే పుస్తకాలు మండల కేంద్రానికీ చేరాయి దాంతో అన్ని పాఠశాల లకు పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు గతేడాది సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్య పుస్తకాలను సరఫరా రావడం జరిగిందాని తలమడుగు మండలం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 23 గిరిజన సంక్షేమ పాఠశాలలు 17 ప్రాథమికోన్నత పాఠశాలలు 03జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు 09 ఆశ్రమ పాఠశాలలు 02 కేజీబీవి 01 ఉండగా మొత్తం 3816 విద్యార్థులు ఉన్నారు అలాగే బడిబాటలో భాగంగా పాఠశాలల్లో చేరే విద్యార్థులకు వెంటనే పుస్తకాలు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు అదే విధంగా పుస్తకాలతో పాటు ప్రభుత్వం ద్వారా అందించే ఏక రూప దుస్తులను కూడా పాఠశాల ప్రారంభం లోనే ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు ప్రైవేట్ పాఠశాల లో అందించే వాటి కంటే ఎక్కువ గా ఆకట్టుకుంటున్నాయి. మంచి క్వాలిటీ తో పాటు అందమైన ప్రింట్ విద్యార్థులను కట్టిపడేసే బొమ్మలు ఉండడంతో చిన్నారులు వాటిని చదివేందుకు ఆసక్తి చూపే విధంగా తయారు చెయ్యడం జరిగిందనీ చెబుతున్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులు ముందుకు వెళ్తున్నాయని విద్యార్థులకు అన్ని మెరుగైన సౌకర్యలు అందిస్తూ కొన్ని ఎంపిక పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ ద్వారా విద్య బోధన చెయ్యడం జరుగుతుంది అని అదే విధంగా మన ఊరు-మన బడితో పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి మరి ముఖ్యం గా విద్యార్థులకు కోడింగ్ నంబర్లు లతో కూడిన పుస్తకాలని ఇవ్వడం ఆ కోడ్‌ను మొబైల్ ఫోన్‌లో క్యూ ఆర్ కోడ్ స్కానర్ యాప్ ద్వారా స్కాన్ చేసిన వెంటనే విద్యార్థులకు సంబంధిత విషయంపై స్పష్టమైన సమాచారంతో కూడిన వీడియోలు ప్లే అవుతాయి ఇవి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడే అవకాశం ఉందని వారు విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు

# లిక్కర్ నో స్టాక్ బ్రాండ్...

**- సిండికేట్ గా ఏర్పడిన కొరత సృష్టిస్తున్న మద్యం వ్యాపారులులి**

ఇచ్చోడ జూన్ 05,(నిజం చెబపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని అడేగామా(కే) గ్రామంలో వైన్స్ దుకాణాల్లో కొన్ని రోజుల నుంచి బ్రాండ్ లిక్కర్ దొరకడం లేదు. దీంతో ఆ మద్యం బ్రాండ్ తాగే మందు బాబులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో నాలుగో వైన్ షాపుల యజమానులు సిండికేట్ గా ఏర్పడి కృతిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం పెరిగిన మద్యం, ధరలతో వైన్ షాపుల యజమానులు బ్రాండ్ లిక్కర్ స్టాక్ ఉంచటం లేదు. ఇతర మద్యం ను విక్రయిస్తున్నట్టు భారీగా సొమ్ము దోస్సుకుంటున్నట్లు తెలుస్తోంది. విషయంపై ఎక్సైజ్ సిఐ జుల్ఫికర్ అహ్మద్ ను నిజం చెపుతాం వివరణ కోరగా వైన్ షాపుల యజమానులను డిమాండ్ ఉన్న మద్యం మాత్రమే అందుబాటులో ఉంచుతారని ,తమకు తెలియదని సమాచారం ఇవ్వడం జరిగింది.






# వైభావంగా మహాలక్ష్మి అమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన





తలమడుగు జూన్ 05 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండలం భరంపూర్ గ్రామములో గ్రామస్తుల భక్తుల సహకారం తో వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి విగ్రహాప్రతిష్ఠ కార్యక్రమం గురువారం వైభవం గా జరిగింది గత మూడు రోజుల నుండి ఆలయం లో విగ్రహ ప్రతిష్టాపన ను పురస్కరించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమలు నిర్వహించారు చివరి రోజు అయినా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామస్తులు భక్తుల మధ్య అమ్మ వారిని నూతన ఆలయ లో ప్రతిష్టించారు ఈ మహా ఘట్టాన్ని కన్నులరా చూసేందుకు భారంపూర్ తో పాటు చుట్టూ పక్కల గ్రామాలలో గల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు అలాగే అమ్మ వారి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు కేదారిశ్వర్ రెడ్డి నాయకులు మేకల మల్లన్న గ్రామ పెద్దకపు మోహన్ రెడ్డీ కే ప్రతాప్ బర్కమ్ మల్లేష్ నర్సయ్య బాపూరావు గణేష్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 05(నిజం చెపుతాం)భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు మనకు నీడను, ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చోడలో రేషన్ కార్డుల జారీలో జాప్యం మీ సేవలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్

ఇచ్చోడ. జూన్ 05 ,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలంలో మీ సేవ ద్వారా కొత్త రేషన్ కోసం దరఖాస్తు చేసుకుని 3 నెలలు గడిచినా, రేషన్ కార్డు అందలేదు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయిలో పెండింగ్‌లో ఉంది కానీ అధికారులు దానిపై దృష్టి సారించడం లేరు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పథకాలకు దూరం రేషన్ కార్డులు లేకపోవడం వల్ల, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుబాటులో లేకపోవడంపై పేద ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ మరియు ఆరోగ్య శ్రీ, రేషన్ ద్వారా పెన్షన్ వంటి ఇతర సంక్షేమ పథకాలను వారు పొందలేకపోతున్నారు. దీనితో పాటు, తహసీల్దార్ మీ సేవ దరఖాస్తులను విచారించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించి రేషన్ కార్డుల జారీని వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వరి, జనుము మరియు జీలుగు విత్తనాలు

లోకేశ్వరం, జూన్ 6 (నిజం చెపుతాం ) ఖరీఫ్ సీజన్ కావాల్సిన వరి, జనుము మరియు జీలుగు విత్తనాలు మన లోకేశ్వర మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్నాయని కావలసిన రైతులు వినియోగించుకోవాలని పి ఏ సి ఎస్ చైర్మన్ అన్నారు. వాటి ధరలు ఆర్ ఎన్ ఆర్ 15048:ధర 1075/-,కె ఎన్ ఎమ్ 1638: ధర 1075/-, జనుము : ధర 2510/-, జీలుగు 30 కేజీల బ్యాగు ధర 2138 /- గా వుంది.కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని రావాలి, అలాగే జనుము, జీలుగు బ్యాగులు కావలసిన వారు వ్యవసాయ అధికారి దగ్గర నుంచి టోకెన్ తీసుకొని రాగలరని పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావు తెలిపారు



# భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన



దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంపెనీల స్వలాభం - చెట్లకు విఘతం

**- మేకులతో పోస్టర్లు- పట్టింపు లేని అధికారులు**

తలమడుగు జూన్ 05( నిజం చెపుతాం ప్రతినిధి ): తమ స్వలాభ ప్రయోజనాల కోసం కొన్ని విత్తన కంపెనీలు ఇతర వాణిజ్య సంస్థలు పచ్చని చెట్లను తమ లాభం కోసం వాడుకుంటున్నారు కంపెనీ యొక్క పోస్టర్లను మేకులతో కొట్టి పచ్చని చెట్లను నిలువునా ఎండేలా చేస్తున్నారు నిత్యం అధికారులు రాకపోకలు సాగిస్తున్న వాటి వైపు ఎవ్వరు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు చేస్తున్నారు సామాన్యులు తలమడుగు మండల కేంద్రంలో గల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండే పచ్చని చెట్లకు పత్తి కంపెనీ లు తమ ప్రచార పోస్టర్లను మేకులతో అతికిస్తున్నారు సాధారణం గా చెట్లకు తమ పోస్టర్లను వైర్ లాంటి వాటితో కట్టుతారు కానీ ప్రస్తుతం మేకులతో పోస్టర్లను అతికించారు అయితే ఇలా చెయ్యడం వల్ల చెట్ల యొక్క ఆయుస్సు తగ్గడమే కాకా కొన్ని సందర్భాల్లో చెట్టే ఎండిపోయే ప్రమాదం ఏర్పడుతుంది మరియు చెట్లను నమ్ముకొని



ఉన్న పక్షుల జీవన విధానానికి కూడా ప్రమాదం పొంచే అవకాశం ఉంది ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చెట్లకు గల బ్యానార్లను తొలగించి మరో మారు అటువంటివి జరగకుండా చెట్లను కాపాడాలని పలువురు యువకులు ప్రకృతి ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు

# పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్

జడ్చర్ల మే 5(నిజం చెపుతాం) మున్సిపల్ పరిధి లోని మాజీ వార్డు మెంబర్, మాజీ ముడా డైరెక్టర్ వై జీ ప్రీతమ్, మాతృమూర్తి ఎండవెట్ల జయమ్మ , నేడు ఉదయం మరణించారని విషయం తెలిసినలి జడ్చర్ల మున్సిపల్‌లి మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్‌లి జడ్చర్ల చర్చ్ లో, జయమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం సాగర్, గుండు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

శేరిలింగంపల్లి, జూన్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ఆయన గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల



ఆయనకు ఒక కిడ్నీ మార్పిడి చేశారు. అప్పటినుండి ఆయన ఆరోగ్య పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదు. అయితే ఈరోజు ఆయనకు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఏఐసి హాస్పిటల్కు హుటాహుటిన తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలుస్తుంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్...

శేరిలింగంపల్లి, జూన్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : -: గురువారం వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీవారికి రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కొండంత.. అమలు చేసినవి గోరంత. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ పాలన రావాలని శ్రీవారికి మొక్కులు. తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వేకువ



జామున వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు. దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్ లపై పడ్డారు అని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు. ప్రతి రంగాన్ని కుదెలు చేశారు అని విమర్శలు గుపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యింది అన్నారు. రైతులను, పింఛన్ దారులను, బీసీ లతో పాటు సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రాష్ట్ర ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ సర్కార్ రావాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ జన్మదిన వేడుకలు

జడ్చర్ల మే 5 (నిజం చెపుతాం)ఈ రోజు హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , మహబూబ్ నగర్ అసెంబ్లీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ , జడ్చర్ల ఎమ్మెల్యే , నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మహబూబ్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ ఆనంద్ గౌడ్ , టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ మరియు మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్ ఎస్సి సెల్ అధ్యక్షులు సాయిబాబా, ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, మహబూబ్ నగర్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజమ్తు అలీ,



జహీర్, అక్బర్, నాగరాజు , ఫహీమ్, సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు

# రూ.166 కోట్లతో జడ్చర్ల నియోజకవర్గానికి విద్యుత్ వెలుగు జిలుగులు

**- చారిత్రాత్మకంగా నియోజకవర్గంలో విద్యుత్ అభివృద్ధి**
**- కాంగ్రెస్ ప్రజా పాలనలో రూ.66.50 కోట్లతో మంజూరైన 21 కొత్త 33 కేవీ సబ్ స్టేషన్లు**
**- నవాబుపేటకు రూ.42 కోట్లతో మంజూరైన 132 కేవీ సబ్ స్టేషన్**
**- 6వ తేదీన ఒకేసారి 17 సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి**
**- నవాబుపేటలో జరగనున్న విద్యుత్ వేడుక**
**- ఇక ఇరవై ఏళ్ల పాటు తీరనున్న జడ్చర్ల విద్యుత్ కష్టాలు**
**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**


జడ్చర్ల, జూన్ 5 (నిజం చెపుతాం) నియోజకవర్గానికి 21 కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్లు, మరో 132/33 కేవీ సబ్ స్టేషన్ ను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ విద్యుత్ ఉప కేంద్రాల



నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ సబ్ స్టేషన్ల నిర్మాణాలతో మరో ఇరవై ఏళ్ల పాటు జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ కష్టాలు ఉండవని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మొదలుకొని 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగేవరకూ కూడా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం

# పెడదారి పడుతున్న యువత

జూన్ 5 (నిజం చెపుతాం మనదేశ యువత ప్రపంచ యువతతో పోటీ పడమంటే ఎక్కడ పోటీ పడుతున్నారో, ఎలా పోటీ పడుతున్నారో తెలుసా? బీడు భూముల్ని బీరు భూములుగా చేస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారా? ప్రభుత్వాల తీరు వల్ల రాను రాను యువత అడుగులు ఎటువైపు వేస్తుంది? ఏ వెంచర్లో చూసినా బీరుపాటిల్లే, ఏ పొలాల్లో చూసిన బీరు బాటిల్లే, ఊరి బయట ఏ చెట్ల కింద చూసిన బీరుబాటిల్లే, ఏ చెరువు గట్టున చూసిన బీరు బాటిల్లే , అక్కడ ఇక్కడ అని కాదు రాను రాను ఎక్కడ ఖాళీ ప్రదేశం దొరికితే అక్కడ బీర్



బాటిల్లే ప్రత్యక్షం అయ్యేటట్టు ఉన్నాయి ఇలా అయితే రాను రాను సమాజం ఎటు దారితీస్తుందో? ఏమవుతుందో ? అర్థం కాని పరిస్థితి భవిష్యత్ తరాలకు నెలకొంది అసలు యువతను నాశనం పట్టిస్తున్నది ఎవరు? యువతని సరైన మార్గంలో నడుపుటలో మన వ్యవస్థలు కుంటుపడిపోయాయా? ఇట్టి విషయం పట్ల గ్రామస్థాయి పెద్దలు, మండల స్థాయి పెద్దలు, జిల్లాస్థాయి పెద్దలు, రాష్ట్రస్థాయి పెద్దలు, కేంద్ర స్థాయి పెద్దలు ఎందుకు పట్టించుకోవట్లేదు? అసలు దేశంలో ఎక్కువ శాతం హత్యలు,ఆత్మహత్యలు, మానభంగాలు ఎందుకు జరుగుతున్న తెలుసా? యువతని అరికట్టక పోవడమేనా అని సందేహాలు కలుగు తున్నాయి

# ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

జూన్ 5 (నిజం చెపుతాం ) ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రతి ఇంటి ముందల ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షించుకుందాం భవిష్యత్ తరాలకు కాపాడుకుందాం పచ్చని భూమి స్వేచ్ఛ గాలి మంచినీరు అందించడం మన అందరి బాధ్యతలు చెట్లు పెంపకం




,ప్లాస్టిక్ వాడకం తగ్గించి వనరులను సంరక్షణ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాలు పంచుకుందాం అనిపేర్కొన్నారు ప్రతి ఒక్కరం బట్ట బ్యాగులు వాడుదాం ఈ కార్యక్రమంలో అలివేలు పల్లవి సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ గోపాల్ గౌడ్ పాల్గొనడం జరిగింది

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

జడ్చర్ల మే 5, (నిజం చెపుతాం)ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 100రోజుల ప్రణాళికలో భాగంగా నేడు జడ్చర్ల పురపాలిక పరిధిలోని పాతబజార్ పోచమ్మ దేవాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక,కమిషనర్ లక్ష్మారెడ్డి మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతను తీసుకోవాలని చైర్ పర్సన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్,నాయకులు కోనేటి నరసింహులు,రా%శీ%మ్మోహన్,వెంకటయ్య, జీనురాల సత్యం,బాలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సారు జర మాకు న్యాయం చేయండి...

మాడ్గుల జూన్ 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగూరు మహేందర్ రెడ్డి,ఎనుముల శ్యామలకు గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 313,314లో ఉన్న మూడు ఎకరాల పట్టా భూమిని ఆక్రమించుకోవడానికి అదే గ్రామానికి చెందిన వంగూరు కృష్ణారెడ్డి,వంగూరు తిరుమల్ రెడ్డి అనే వ్యక్తులు మా పొలంలో పేనిషింగ్ గా ఏర్పాటు చేసుకున్న370 ఖడీలను అక్రమంగా రాత్రి వేళలో ధ్వంసం చేశారని వారు చెప్పారు.ఈ సందర్భంగా గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ భూవివాదంలో గత 20యేండ్ల నుండి మమ్ములను మానసికంగా,భౌతికంగా ఓ బడ కాంగ్రెస్ నాయకుని అండదండలతో వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి బాధితులు తీసుకపోగా ఆయన స్పందించి బాధితులకు న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు సూచించినప్పటికీ మాకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు వాపోయారు.ఈ విషయంపై



బాధితులు మార్చి 17న మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ మాకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని వారు వాపోయారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు మాపై దయచూపి నిరుపేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాకు తగు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల జూన్ 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామానికి చెందిన ఆరెకంటి యాదమ్మ ఇటీవల మృతి చెందినాది.విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ చెప్పగా ట్రస్టు ద్వారా 3000 రూపాయలు, శివ కుమార్ గౌడ్ 3000 రూపాయలు వ్యక్తిగతంగా మృతురాలు కుటుంబానికి బుధవారం అందజేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య ( చంటిబాబు), కొప్పుల శ్రీరాములు గౌడ్, పందుల శ్రీకాంత్ గౌడ్, కొప్పుల శేఖర్, కొప్పుల రామస్వామి, విజయ్, వెంకటయ్య,బక్కయ్య తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల వద్ద జాతర

**- కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ సన్నబియ్యం ప్రకటనతో లంగర్ హౌస్ లో రేషన్ షాప్ వద్ద బారులు తీరిన లబ్ధిదారులు...**

గండిపేట్, జూన్ 5 (నిజం చెపుతాం): కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ కోటాను ప్రకటించడంతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రేషన్ షాప్ ల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ కోటాను ఇవ్వడంతో రేషన్ షాప్ వద్ద ప్రజలు వేలాది సంఖ్య లో నిలుచుండి సన్నబియాన్ని తీసుకొని వెళ్తున్నారు. ఈ క్రమంలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో మళ్లీ లభిస్తాయో లేదో అని జనాలు మాకుమ్మడిగా రేషన్ షాపుల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో చేసేది ఏమీ లేక రేషన్ షాప్ వారు ఆందోళన చెందుతున్నారు. లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్ లోని ఓ రేషన్ షాప్ వద్ద గురువారం సాయంత్రం వేలాదిమంది రేషన్ షాప్ వద్ద క్యూలో నిలుచున్నారు. అయితే గత నాలుగు రోజుల నుంచి రేషన్ షాపు లో సన్న బియ్యం మూడు నెలలది ఒకేసారి ఇవ్వడంతో తొందరగా అయిపోతుంది. అని మళ్లీ దొరుకుతుందో లేదో అని లబ్ధిదారులు వేలాది సంఖ్యలో రేషన్ షాపుల వద్ద క్యూలో నిల్చోని సన్న బియ్యాన్ని తీసుకొని వెళుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 వరకు తీసుకోవచ్చని ప్రకటన చేసినప్పటికీని లబ్ధిదారులు సన్న బియ్యం దొరుకుతాయో లేవో అని ఆందోళన చెందుతూ క్యూలో నిలుచొని సన్నబియాన్ని తీసుకెళు_న్నారు. చివరికి రేషన్ షాపుల వద్ద జనాలు బారులు తీరడంతో



పోలీసులు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓ పక్క పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రకటనలు చేసినప్పటికీని మరోపక్క లబ్ధిదారులు ఎగబడి క్యూలో నిలుచుంటున్నారు. అయితే కొన్నిచోట్ల లబ్ధిదారులు క్యూలో నిల్చుని తగాదాలకు పెట్టుకుంటున్నారని దీంతో తలనొప్పిగా తయారైందని వివిధ రేషన్ షాప్ లో ఓనర్స్ ఆందోళన చెందుతున్నారు. ప్రజలందరూ సమయమనం పాటించి ఈ నెల 30 వరకు సన్నబియాన్ని ఇస్తామని మరోపక్క డీలర్లు కూడా లబ్ధిదారులకు హామీ ఇస్తున్నప్పటికిని ససేమిరా అని షాపులు తెరవకముందే ఉదయం ఏడు గంటలకి వచ్చి నిలుచుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని జనాలు గొడవలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పర్యావరణంతోనే మానవాళికి ఆరోగ్యం

**- ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క తప్పనిసరిగా నాటండి**

**- మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు : ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క తప్పనిసరిగా నాటాలి పర్యావరణం తోనే మానవాళికి ఆరోగ్యం మానవాళి మనుగడ బాగుండాలంటే పర్యావరణం బాగుండాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద లాయర్ల, ఫారెస్ట్, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ సూరి రెడ్డి మాట్లాడుతూ మానవాళి ఆరోగ్యం బాగుండాలంటే




పర్యావరణం బాగుండాలన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో కోర్ట్ లాయర్లు, ఫారెస్ట్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ,రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి..





పాలేరు జూన్ 4 ( నిజం చెపుతాం న్యూస్ )రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. ది.05.06.2025 ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామంలోని రైతు వేదిక లో జరిగిన రైతు సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.భూ సమస్యలపై రైతు ల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా ఉన్న భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం కానున్నాయని అన్నారు.భూ సమస్యలపై రైతులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజలు

పాలేరు జూన్ 05 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం నాచేపల్లి లో చుట్టు రేణుక,పేరం గంగమ్మ కు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన తెలిపారు.





# బోనకల్ లో నేడే విద్యుత్ వినియోగదారుల సదస్సు

బోనకల్ జూన్ 05, నిజం చెపుతాం: బోనకల్ మండలంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ది. 06/06/2025.న బోనకల్ మండలం లోని రావినూతల గ్రామంలో గల రైతు వేదిక కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పరచినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ తెలిపారు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, విద్యుత్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గత బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు సమస్యలు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం. 10:30 ని'ల నుండి 01:00 వరకు స్వీకరించబడునని అన్నారు. కావున వైరా సబ్ డివిజన్ పరిధిలోని వైరా మండలం, బోనకల్ మండలం.టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని.ఎన్.వి వేణుగోపాల చారి,చైర్పర్సన్,కె.రమేష్,మెంబర్ టెక్నికల్ .చరణ్ దాస్, మెంబర్ ఫైనాన్స్, ఎం. రామారావు. ఇండిపెండెంట్ మెంబర్.వైరా సబ్ డివిజన్. ఏడిఈ. పి. కిరణ్ కుమార్ కోరారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రేంజర్ తేజస్వి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద పారిశుధ్య పనులు నిర్వహించి ప్లాస్టిక్ కు సేకరించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. పర్యావరణం కాపాడటానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి మొక్కను పెంపొందించాలన్నారు. చెట్లను నరకడం వలన మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్వోలు గోవింద్, ఏడుకొండలు, వెంకటమ్మ,



రామనాథం, సూరయ్య, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలను విరివిగా నాటుదాం - పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

బోనకల్: జూన్ 5, నిజం చెపుతాం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్రై సంస్థ సహకారంతో. గోవిందపురం గ్రామంలో రెండు రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా మొదటి రోజు గ్రామంలోని యుక్త వయసు బాల బాలికల తో గతంలో క్రై సంస్థ బాధ్యులు ఏర్పాటుచేసిన, ఎఫర్ట్ బాలల సంఘంలోని పిల్లలకు చెట్ల ప్రాముఖ్యతను వాటి అవసరాలను అవి లేకపోతే జరిగే అనర్థాల పై సెషన్ నిర్వహించి క్షేత్ర పర్యటన ద్వారా విజ్ఞానాన్ని కలిగించుటకు బాలల సంఘ సభ్యులను రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి.గోవిందపురం గ్రామంలో ఉన్న పండ్ల తోటలకు ఒక బృందాన్ని కూరగాయల తోటలకు వేరొక బృందాన్ని తీసుకెళ్లి అక్కడి రైతులతో మాట్లాడించి పిల్లలకు ప్రత్యక్ష అవగాహన ఏర్పాటు చేశారు. తదనంతరం ఈ బృందాలను గ్రామంలో ఉన్న కూరగాయల అమ్మే షాపుల దగ్గరకు తీసుకెళ్లి అవి ఎక్కడ నుంచి వస్తున్నాయి ఎలా వస్తున్నాయి ఏ విధంగా అమ్మకం సాగిస్తున్నారు అనే అంశాలపై అవగాహన కల్పించారు. తదుపరి రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పిల్లలందరి చేత వారికి నచ్చిన ఒక చెట్టు బొమ్మను వారిచే గీయించి ఆ చెట్టు యొక్క ఉపయోగాలు వారు తెలుసుకున్న విషయాలను పేపర్ పై ప్రజెంటేషన్ చేయించి పర్యావరణ పరిరక్షణలో వృక్షాల భాగస్వామ్యం గురించి అదేవిధంగా చెట్లు నాటడం మరియు ఉన్న చెట్లను సంరక్షించుకోవడం గురించి ఈ గ్రామంలో తీసుకోవలసిన చర్యల పై గ్రామ సెక్రటరీ కు వినతి పత్రం పిల్లల చేత ఇప్పించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. తదనంతరం గత సంవత్సరం ఇదే ప్రోగ్రాంలో భాగంగా నాటిన చెట్ల దగ్గరకు పిల్లలను తీసుకెళ్లి వారి యొక్క అనుభవాలను మిగిలిన పిల్లలకు కమ్యూనిటీ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ.మురళి మాట్లాడుతూ కేవలం చెట్లు పెంచడమే కాకుండా పిల్లలకు ఈ విధమైన వాస్తవ అనుభవాలను క్షేత్ర పర్యటనలను ఏర్పాటు చేసినప్పుడే పిల్లల మెదడులో పర్యావరణ పరిరక్షణ గురించి ఒక మంచి భావన ఏర్పడుతుందని ఈ విధంగా కార్యక్రమం చేపట్టిన క్రై సంస్థ వారిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రై సంస్థ బాధ్యులు,కరుణ .బాలల సంఘ సభ్యులు గ్రామ కమ్యూనిటీ ప్రజలు పాల్గొన్నారు.

# బాషా టైల్స్ గ్రానైట్ ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం జూన్ 5 ( నిజం చెబుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం చర్ల రోడ్ లో నూతనంగా బాషా టైల్స్ గ్రానైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వీరి వ్యాపారం అభివృద్ధి



చెందాలని కోరారు.అనంతరం యజమాని బాషా,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ అభివృద్ధి ఆయన ద్యేయం

**- పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే ఆయన లక్ష్యం**
**- తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన మహా నాయకుడు మన పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- ఆయన బాటలోనే మన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.**



పాలేరు జూన్ 5 ( నిజం చెపుతాం న్యూస్)శ్రీనివాస రెడ్డి తమకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా అమలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్న నియోజకవర్గ నాయకులపాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ స్కూల్, జేఎన్టీయూ యూనివర్సిటీ,నర్సింగ్ కళాశాల,మున్నేరు రిటైనింగ్ వాల్,మున్నేరు నుంచి పాలేరు రిజర్వాయర్ కు నీటి తరలింపు లాంటి బృహత్తర కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించిన ఘనత మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ది.అంతే కాక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో పారదర్శకంగా ఉండలాని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తున్న మంచి మనిషి మన పొంగులేటి. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల తో పాటు, బీటీ రహదారులు, చెక్ డ్యామ్ లు నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఘనత మన మంత్రి ది. గత ప్రభుత్వం లో పేదలు ఎంతో మంది తమ సొంత ఇల్లు కోసం ఎదురు చూస్తే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది కాలం లోనే పేదల మోము లో చిరునవ్వు చూడాలని ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారు. భూ భారతి చట్టం తీసుకొచ్చి రైతులు ఎన్నో ఏళ్ళుగా పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపిన మార్గదర్శి.అంతే కాదు ఏ పదవీ లేనప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం తన సొంత డబ్బులు ఇచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న మహామనిషి ఇలా చెప్పుకుంటే పోతే ఆయన జీవితం ఒక చరిత్ర అవుతుంది. వెన్నెపూసల సీతారాములు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్.

# ఆలయపున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు కార్యక్రమాలు



భద్రాచలం జూన్ 5 నిజం చెబుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పురుషోత్తపట్నం గ్రామంలోని ఆలయ పన ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగామొదటి మంగళ తోరణాలంకరణ, పంచ పల్లవ తోరణా అలంకరణ, గ్రామదేవతల ఆహ్వానం, విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం పంచగవ్యప్రాసన, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశ స్థాపన, యోగినీ క్షేత్రపాలక, వాస్తు నవగ్రహ, సర్వతోభద్ర మండపారాధనలు, వేద పారాయణం, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, జలాధివాసం, ప్రదోష కాలార్చన, మహా నివేదన, నీరాజనం మహా మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నకు గ్రామంలోని 15 జంటలుహోమం దగ్గర కూర్చోవడం జరిగిందిఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ...

**- మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి**



చర్ల జూన్ 05(నిజం చెపుతాం)మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ జిల్లాలో నేడు మరోఎన్కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే.అయితే ఈ ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు లక్షిసింహాచలం అలియాస్ సుధాకర్ అలియాస్ గౌతమ్ మృతి చెందాడు.సుధాకర్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. సింహాచలం అలియాస్ సుధాకర్పై రూ. కోటి రివార్డు ఉంది. 2004 ప్రభుత్వంతో శాంతి చర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు.కాగా,ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ఎన్కౌంటర్లలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల మావోయిస్టు పార్టీ అగ్రనేత కేశవరావు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు ఎన్ కౌంటర్ మరో 27 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటన మరువక ముందే ఇవాళ మరోఎన్ కౌంటర్ జరగడం అగ్రనేత గౌతమ్ మృతిచెందడం హాట్ టాపిక్గా మారింది.....

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు..

**- అధికారులకు తహశీల్దార్ స్వీట్ వార్నింగ**




కల్లూరు జూన్ 5( నిజం న్యూస్):జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు రైతు వేదికలో ఎంపీడీవో దినసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపత్తుల నివారణ పై అవగాహన సదస్సు లో స్పెషల్ ఆఫీసర్ సునీత,తహశీల్దార్ పులి సాంబశివుడు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్యల్లో అలసత్యం వహిస్తే వేటు తప్పదని అధికారులకు స్వీట వార్నింగ్ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లో మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులందరూ నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల వ్యాప్తంగా వర్షాకాలంలో ప్రజలకు, జంతువులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో సంభవించే వైరల్ ఫీవర్,డెంగ్యూ, మలేరియా,టైపాడ్, కోవిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీరు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వర్తించాలని కోరారు. విపత్తు సమయంలో సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని ,ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు, అంగన్వాడీటీచర్లు, ఆశా వర్కర్లు టీమ్గా ఏర్పడి సమన్వయంతో ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఏ అధికారైన విపత్తుల సమయంలో ఇది నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆదేనుసారం టెర్మినేట్ చేస్తామని అధికారులను హెచ్చరించారు .గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావతం కాకుండా కొత్తగా వచ్చిన కార్యదర్శులు అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్ ఎంఈఓ నివేదిత, ఏపిఎం బీరవల్లి రాంబాబు ,ఏసీడీపీఓ రత్తమ్మ ,వైద్యాధికారులు నవ్య కాంత్, విద్యుత్ ఏఈ వెంకట్,గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత కాకాణికి మూడ్రోజుల పోలీసు కస్టడీ

అక్రమ మైనింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డిని మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నెల్లూరు జిల్లా కోర్టు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను, ఈ కస్టడీ కాలంలో న్యాయవాదుల సమక్షంలోనే విచారించాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్లో కాకాణి గోవర్ధన్రెడ్డిపై ఈ కేసు నమోదైంది. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, చట్టవిరుద్ధంగా రవాణా చేయడం, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను వినియోగించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్ను అడ్డుకోవాలని చూసిన గిరిజనులను బెదిరించినట్లు కూడా ఆయనపై అభియోగాలున్నాయి. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడిగా (ఏ4) ఉన్నారు.


# శ్రీలక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబాను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



కల్లూరు జూన్ 5( నిజం న్యూస్)కల్లూరు మున్సిపాలిటీ పరిధి టిటిడి కళ్యాణ మండపం పక్కనా కృష్ణా రెస్టారెంట్లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబాను గురువారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యం భూసం దుర్గాప్రసాద్, భూసం ప్రశాంత్ లను అభినందించారు. మండల ప్రజలకు రుచికరమైన ,నాణ్యమైన ఆహారం అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,బైర్ల కాంతారావు,ఉబ్బన కరుణాకర్, బొడ్డు కృష్ణ ,టైలర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గంగాభవాని పార్వతి రాజరాజేశ్వరుని కళ్యాణం

**- కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




వేములవాడ, జూన్ 5 (నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని మూలవాగులో కొలువైన శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ గంగా భవాని పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి అమ్మవారికి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లికి కళ్యాణం తో పాటు బోనాలు సమర్పించి ఈ ప్రాంత ప్రజలందరూ పాడిపంటలతో ఆరోగ్యంతో ఉండాలని వర్షాలతో నీటి ఎద్దడి లేకుండా చూడాలని గంగపుత్రులు మొక్కును చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలతో పంటలు సమృద్ధిగా కురవాలని గంగాభవాని తల్లి దయతో వేములవాడ పట్టణ అభివృద్ధికి నేను సిద్ధంగా ఉన్నానని, గంగమ్మ గుడి కి వెళ్లే రహదారి బాగోలేదని, బ్రిడ్జి నిర్మాణానికి కట్టుబడి ఉన్నానని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని హామీ ఇచ్చారు. గుడి చుట్టూ మురుగునీరు చేరుతుందని ఆ మూర్గునీరును తరలించే దిశగా, ఏర్పాట్లు చేపట్టామని త్వరలోనే ఆ ప్రక్రియ కూడా పూర్తవుతుందని, గంగాభవాని గుడికి వచ్చే భక్తులకు గంగపుత్రులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గంగా భవాని కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన గంగపుత్ర కుల బాంధవులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గంగపుత్ర సంఘం నాయకులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పరిషయ్య, సొసైటీ సంఘం అధ్యక్షులు పంపరి శంకర్, కూర దేవయ్య, పంపరి దేవయ్య, పంపరి అశోక్, కూర పరిషయ్యా, పూస రమేష్, కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, పంపరి అంజయ్య, కూర అనిల్, దివిటి శంకర్, దివిటి గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు లిఖితపూర్వకంగా ఇవ్వాలి






మహబూబాబాద్ జిల్లా జూన్, 5, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, చిన్న గూడూరు మండలం జయ్యారం, కురవి మండలం నేరేడ, సుదనపల్లి గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని, ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు, కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు.పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి,ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు.దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలనిసూచించారు.ఈ సందర్భంగా దుకాణంలో పత్తి విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపు లో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు, విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉంది, రసీదు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు. విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్త గా పొందుపరచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి





**- ఇంచర్ల ఏకో పార్క్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాడాలని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిది..





రామగుండం ఆర్ సి జూన్ 5, (నిజం చెపుతాం) అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),కమిషనర్ (ఎఫ్ ఎ సి)జె.అరుణ శ్రీప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో..రామగుండం నగర పాలక సంస్థ,సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్,ఎన్ టి పి సి, అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ,జి పి పి పి పి జి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో..ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు.చెట్లను పెంచాలని అన్నారు.పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు.కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం గా ఏర్పడ్డారు.ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.. కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,సింగరేణి అధికారి డెనిల్ కుమార్,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వి.శుక్లా,ఎన్ టి పి సి అధికారి కె వి రావు,అల్ట్రా టెక్ సిమెంట్ జి.ఎం.ఎస్ రెడ్డి,కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్,కనక జ్యోతి,రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి,శంకర్ రావు,మెప్మా టి ఎం సి రజనీ,సి ఓ లు,ఆర్ పి లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం రైతు వైదిక లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించిఅడిగితెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వెంకటాపూర్ మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 09 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూసమస్యలకుసంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యల పరిష్కారం...

**- కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు,శంతన్ రామరాజు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 5, (నిజం చెపుతాం న్యూస్).భూభారతితో భూసమస్యలకు పరిష్కారం లభించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శంతన్ రామరాజు అన్నాడు. గురువారంనాడు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది రైతుల సమస్యలు విని తగు సూచనలు చేశారు. అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వివరాలు సేకరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ, ధరణి పేరుతో ప్రభుత్వ భూములతో పాటు నిరుపేదల భూములు సైతం అన్యాక్రాంతం అయ్యాయని వాపోయారు. ధరణి అమలులో ఎన్నో అవకతవకలు జరిగాయన్నాడు. దశాబ్దాలుగా పట్టేదారుగా ఉన్నాకూడా పట్టాపాసు పుస్తకాలు ఇవ్వకుండా గత అదికారులు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నాడు. గతానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభ్యత్వం భూభారతి చట్టం ద్వారా రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందని అన్నాడు. ఏగ్రామంలో చూసినా ఏ కుటుంబంలో చూసినా ధరణి చిచ్చు రైతులపాలిట శాపంగా పరిణమించిందని అన్నాడు. ప్రజలంతా తమతమ గ్రామాల్లో జరిగే సదస్సుల ద్వారా తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం పొందాలని పిలుపునిచ్చాడు. అనంతరం నూతనంగా భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ కు రైతులంతా ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఇంకా ఈకార్యక్రమంలో ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి ఉప్పలయ్య, హరిసింగ్ నాయక్, చిట్టిమల్ల శ్రీనివాస్, బొమ్మరాజు కుమారస్వామి, ఆరే దయాకర్, కందుకూరి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని, మొక్కలు నాటిన అదనపు కలెక్టర్





రామగుండం ఆర్ సి,జూన్ 5,(నిజం చెపుతాం)(స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్.ఎ.సి) జే.అరుణ శ్రీప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని, గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో..రామగుండం పట్టణ ప్రకృతి వనం,నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ...త్వరలో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం 30 మంది స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో..నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తేజస్విని, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సిబ్బంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# రహదారులపై పశువులు ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**- పట్టించుకోని అధికారులు**

ఏటూరునాగారం జూన్ 6:(నిజం చెప్తాం)ఏటూరు నాగారం మండలంలోని ప్రధాన రోడ్డుపై రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పదుల సంఖ్యలో పశువులు రోడ్డుపై అడ్డంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏటూరు నాగారం రామన్నగూడెం ప్రధాన రోడ్డుపై 15 నుంచి 20 పైగా ఎద్దులు గేదెలు రోడ్డుపై అడ్డంగా పడుకొని, ఉంటున్నాయి. వీధిలైట్లు లేని ప్రదేశాల్లో నల్లటి తారు రోడ్డుపై ఉండే గేదలు వాహనాలు లైట్ వెలుతురుకి కనిపించకపోవడంతో రోజుకు ఏదో ఒక చోట వాహనాలు ఢీకొనడంతో పశువులను తీవ్రంగా వాహనదారులు ఢీకొని తీవ్రంగా గాయపడిన సంఘటన చాలా ఉన్నాయి ఉదయాన్నే పశువులు మేత కోసం వదిలే యజమానులు కొందరు యజమానులు సాయంత్రం పశువులను ఇంటికి తోలుకువచ్చి కట్టేయడంలో అంతగా శ్రద్ధ చూపకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది పశువులను కట్టేయడంతో నిర్లక్ష్యంగా వదిలేస్తూ యజమాను రోడ్డుపై ప్రమాద శాతం ఏదైనా వాహనం ఢీకొడితే వారి నుంచి వేలాది రూపాయలు నష్టపరిహారాన్ని మొక్కుబడిగా వసూలు చేస్తున్నారని ఒప్పుకుంటే దాడి చేసి కొడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పశువులు నిర్లక్ష్యంగా రోడ్డుపై వదిలేసి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి పశువులను రోడ్లపైకి రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇల్లు ఇప్పించండి మహాప్రభో..!



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 5: భూపాలపల్లి మండలం కి చెందిన గొర్లవీడు గ్రామంలో వేల్పుల రాజమల్లు, రాధమ్మ నిరుపేద దంపతులు గత 55 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఒక్క ఇంటిని కూడా పొందలేదని ఆవేదన వ్యక్త పరిచారు. ఇందిరమ్మ ఇల్లు కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ వారి దరఖాస్తును ఎల్ 3లో ఉంది అనే సాకుతో తిరస్కరిస్తూ, అర్హులైన వారికి న్యాయం జరగకపోవడం బాధాకరం ఉందన్నారు. పదుల ఏళ్లుగా ఓ చిన్న గుడిసె తాత్కాలిక నివాసంగా వాడుకుంటున్నామన్నారు. వృద్ధాప్యంలో ఉన్న మాకు మరొక ఉపాధి మార్గం లేకపోవడంతో ఇల్లు కోసం ఎదురుచూస్తున్నామని, మా బాధను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు మరియు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తక్షణం స్పందించి, వేల్పుల రాధమ్మ దంపతులకు గృహ నిర్మాణం కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...

**- డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)సికింద్రాబాద్లో లెనోవా సౌమ్య క్యాన్సర్ హాస్పిటల్ ను సందర్శించి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే క్యాంటీన్లో టీ కప్స్ బదులుగా గ్లాస్ కప్పులు వాడాలని గ్రీన్ ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్ ని వాడాలని ప్రాక్టికల్ గా క్యాంటీన్ సందర్శించి క్యాంటీన్ లో వాడుతున గ్లాస్/స్టీల్ ప్లేట్ ను చూసి క్యాంటీన్ మేనేజర్ మాధవరావుకు ధన్యవాదములు తెలిపారు.ఇలాగే ప్రతి హెూటల్స్ లో మార్పు ప్రతి మనిషిలో ఈ మార్పులు రావాలని కొబ్బరి బోండా తాగే టపుడు ప్లాస్టిక్ స్ట్రాను ని షేధించాలని ప్రతి ఇంట్లో చెట్లను నాటాలి పర్యావరణ పరిరక్షణ చేయాలని కన్స్యూమర్ కమిషన్ మీడియోటర్ డి.గోపాల్ నారాయణ హాస్పిటల్, హెూటల్స్ లోనూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ హాస్పిటల్ క్యాంటీన్ లో అవేర్నెస్ చేయడం జరిగింది. ప్రతి మనిషి ప్లాస్టిక్ నుండి నిషేధించాలని పర్యావరణ పరిరక్షణ నా బాధ్యత ముందుకు రావాలి.ఈ వేదిక నా బాధ్యత గా మేధావులు అయినటువంటి.డాక్టర్లు న్యాయవాదులు టీచర్లు న్యాయమూర్తులు పొలిటికల్. యువకులు మహిళలు విద్యార్థులు ఫార్మర్,యాక్టర్స్, కన్స్యూమర్ ఆక్టివిస్ట్ లు కంకణ బద్ధులై పర్యావరణ పరిరక్షణ వేదికను ఒక బాధ్యతగా తీసుకొని ఈ దినోత్సవం నుండి ముందుకు సాగాలని డి.గోపాల్ నారాయణ కోరారు.

# మానుకోట సుందరీకరణకు కోటి రూపాయలు వేచించడం అవసరమా?





- మే 29న నిజం చెప్తాం దినపత్రికలో వచ్చిన వార్తకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించడం జరిగింది.
- జూన్ 5న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టూప్పో, మున్సిపల్ డి ఈ ఉపేందర్ తో కలిసి కొత్త బజార్ లోని ఫౌంటెన్స్ను పరిశీలించారు.
- డి ఈ ఉపేందర్ పరిస్థితులను వివరించగా అదనపు కలెక్టర్ తగు సలహాలు ఇవ్వడం జరిగింది.
- ఇటీవల ఈ ఫౌంటెంట్స్ నిర్మాణాలపై పలు పత్రికలలో వార్త కథనాలు వెల్లువెత్తాయి.
- జిల్లా హెడ్ క్వార్టర్ లోని కొన్ని మెయిన్ బజార్లలోని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్న వాటిని పట్టించుకునే నాథుడు లేడు.

**నిజం చెపుతాం వార్తకు స్పందన**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జూన్ 5, (నిజం చెప్తా%శీ% న్యూస్).మానుకోట సుందరీకరణకు కోటి రూపాయలు వెచ్చించడం అవసరమా? అన్న వార్తను మొట్టమొదట "నిజం చెప్తాం"దినపత్రికలో మే 29న వార్త రావడం జరిగింది. ఇట్టి వార్తకు జూన్ 5న సంబంధిత జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టుప్పొ, స్థానిక మున్సిపాలిటీ డి ఈ ఉపేందర్ తో కలిసి కొత్త బజార్ లోని ఫౌంటెన్సును పరిశీలించడం జరిగింది. కొత్త బజార్ లోని ముత్యాలమ్మ గుడి, మూడు కోట్ల సెంటర్ వద్ద నిర్మితమయ్యే ఈ రెండింటిని కొద్ది మార్పులతో ఈ ఫౌంటెన్సును నిర్మించమని అదనపు కలెక్టర్ అన్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటే జిల్లా హెడ్ క్వార్టర్ అయినా మహబూబాబాద్ పట్టణంలో కొత్త బజార్లో మూడవ రైల్వే లైన్ నిర్మితమవుతుందని, రైల్వే పక్కకు ఉన్న రోడ్డును రైల్వే అధికారులు మూసి వేయడం జరిగింది. రైల్వే నిర్మించిన ప్రహరీ గోడ ఈ ఈవతలీ నుండి రోడ్డును తీయడం జరిగింది. కంకర, మట్టి తో నిండి ఉన్న ఈ రోడ్డు వర్షం వస్తే టూ వీలర్స్ వెళ్లే పరిస్థితి ఉండదు. ఎండలు కొడితే విపరీతమైన దుమ్ము లేసి ఎదురు గా వచ్చే వాహనాలు కనిపించవు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఈ రోడ్డు లో ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి. ఎమ్మెల్యే కే గానీ, ఎంపీకే గాని, ఎమ్మెల్సీ కే గానీ, జిల్లా ఉన్నతాధికారుల కే కానీ ఈ రోడ్డు గురించి పట్టించుకునే నాథుడే లేడు. ఇక ఉన్న ఒక్క పై ఓవర్ బ్రిడ్జి, ఈ బ్రిడ్జి మీది నుంచి ప్రయాణం చేయాలంటే చుక్కలు కనిపిస్తాయి. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక్క మహబూబాబాద్ లోనే మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య హయాంలో ఈ బ్రిడ్జి ని నిర్మించారు. 36 వంకలు తిరుగుతూ నిర్మించిన ఈ బ్రిడ్జి నుండి ప్రయాణిస్తుంటే మధ్య మధ్యలో వేసిన ఇనుప రాడ్లు పైకి లేవటమే కాకుండా పెద్ద మొత్తంలో చాలా దిక్కున పగుళ్లు ఏర్పడి మెడ నొప్పులు, నడుము నొప్పులు లేని వారికి ఈ బ్రిడ్జి మీద ప్రయాణం చేస్తే వెంటనే వస్తాయి. ఈ బ్రిడ్జి ని పట్టించుకునే సంబంధిత అధికారులే లేకుండా పోయారు. కనీసం మరమ్మత్తులకు కూడా నోసుకోకుండా అయిపోయిన ఈ బ్రిడ్జి మీద ప్రయాణం చేయడం అంటే నరకానికి పాస్పోర్ట్ చేసుకున్నట్లే, ఇది ఇలా ఉంటే నెహ్రూ రోడ్డు నుండి పత్తిపాక, మంగలి కాలనీ, నుండి వెళ్లే బైపాస్ రోడ్డు కు డాంబర్ రోడ్డు వేసేందుకు సుమారు ఐదు సంవత్సరాలు పట్టిందంటే అతిశయోక్తి కాదు. అయినా ఇప్పటి వరకు ఈ రోడ్డు పూర్తికాక పత్తిపాకకు మధ్యలోనే ఆగిపోయింది. ప్రస్తుత రాజకీయ నాయకులు కానీ, సంబంధిత అధికారులు కానీ వీటిపై దృష్టి పెట్టక మహబూబాబాద్ పట్టణ సుందరీకరణకు కోటి రూపాయలు వెచ్చించడం అంటే దుస్సాహసమే. ప్రజలకు అత్యవసరంగా అవసరం ఉన్న సమస్యలను పక్కకు పెట్టి పట్టణ సుందరి కరుణ పేరుతో కోటి రూపాయలు వెచ్చించడం అవసరమా అని పలు సంఘాలు, రాజకీయ పార్టీ ల నాయకులు విమర్శలు చేస్తున్నారు.



మానుకోట పట్టణ సుందరీకరణకు కోటి రూపాయలు వెచ్చించడం అవసరమా?.

- మూడు చోట్ల కొత్త ఫౌంటెన్స్, రెండు పాత వాటిని పునరుద్ధరించడం.
- కొత్త వాటికి ఒక్కొక్క ఫౌంటెన్స్ కు 20 లక్షల చొప్పున, పాత వాటి పునరుద్ధరణకు 15 లక్షల చొప్పున మంజూరు జరిగింది.
- మొత్తం సుమారు కోటి రూపాయలు ఈ ఫౌంటెన్స్ కు వెచ్చించడం జరుగుతుంది.
- అయితే ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడే ఈ జిల్లాలో ప్రస్తుతం ఈ ఫౌంటెన్స్ అవసరమా?. అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.
- ఈ కోటి రూపాయలు వెచ్చించితే కొన్ని వార్డులలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు వేసే అవకాశం ఉన్న అవసరం లేని ఫౌంటెంట్స్ పెట్టడం అవసరమా?.
- ఉన్న ఫౌండేషన్ సక్రమంగా వినియోగించడంలో విఫలమవుతున్న మున్సిపాలిటీ కొత్త వాటిపై కోటి రూపాయలు ఖర్చు చేయడం అవసరమా? అని ప్రజల విమర్శ

మిగతాది రేపు....

Nijam Cheputham Daily Newspaper 30-05-2025 - TS&AP Edition
https://www.nijamnews.in/clip/123273

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ అధికార సంస్థ సెక్రెటరీ వి.రజిని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)నేడు వనపర్తి కోర్టు ప్రాంగణంలో పారా లీగల్ వాలంటీర్లతో మాట్లాడుతూ 14.06, 2024. వనపర్తి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. కావున గ్రామాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వనపర్తి. రాజీమార్గమే రాజమార్గం అంటూ ప్రతి ఒక్కరికి పాంప్లెట్ అందజేయాలని మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఈ లోక్ అదాలత్ తో అన్ని రాజీ పడదగిన కేసులు బ్యాంకు కేసులను, చెక్ బౌన్స్ కేసులను సివిల్ మరియు రాజీకి వీలైన క్రిమినల్ తగాదాలను, ట్రాఫిక్ చాలన్ కేసులను, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎక్సైజ్ కేసులను, ఇన్సూరెన్స్ కేసులను, చిట్ఫండ్ కేసులను, ఇరువర్గాలు రాజీ పడవచ్చని పారా లీగల్ వాలంటీర్లకు చెప్పడం జరిగింది. మనకు టైం వృధా అవ్వదు డబ్బులు వృధా కావు, కావున ప్రజలందరినీ లోకా అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. ఎవరైతే కేసులు పెట్టుకుని కోర్టులో చుట్టూ తిరుగుతున్నారో వాళ్లకు చెప్పాలి. వాళ్లకు సత్వర న్యాయం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారాలిగల్ వాలంటరీ బంకల రవీందర్, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ మరియు అంగన్వాడి మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి..



**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెవుతాం)గురువారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై సమీక్ష



నిర్వహించారు.ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే నిబంధనల ప్రకారం ఆర్.పి.యం తో హార్వెస్టింగ్ చేసి కొనుగోలు కేంద్రాల్లో బాగా ఎండబెట్టి తూకం చేయించుకునే విధంగా రైతులకు వివరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెబ్బేరు, శ్రీరంగాపూర్, చిన్నంబావి, గోపాల్ పేట మండలాల్లో దాదాపు 10 నుండి 12 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాల్సి ఉందని, వాటిని వారం రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలు మూసివేయాలని సూచించారు. రోజుకు మూడు వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాల్సి ఉంటుందని, కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఆరబెట్టి తూకం త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 2.57 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు అంటే 95 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన 5 శాతాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు.అదేవిదంగా ఇప్పటి వరకు 42000 రైతుల నుండి 600 కోట్ల రూపాయల వడ్లు కొనుగోలు చేసి రూ. 458 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన 130 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఆన్లైన్ ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని కో ఆపరేటివ్, డి.ఆర్.డి. ఎ. అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, కోపరేటివ్ అధికారి బి. రాణి, డి.పి.యం అరుణ, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మానస తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)ప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు.గురువారం శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ సరిగ్గా చేయాలని, రోజువారీగా రికార్డులు నవీకరణ చేయాలని ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...







- కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్. సునీత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం.ఆర్ సునీత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయస్థానంలో పర్యావరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాత్రమే కాకుండా ప్రతిరోజు కూడా చెట్లను నాటడం వాటిని కాపాడుకోవడం భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించడం మన అందరి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా పచ్చ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని భవిష్యత్తులో ప్లాస్టిక్ భూతం మానవాళికి ఎంతో హాని కలిగిస్తుందని తెలియజేశారు. అడవులలో ప్లాస్టిక్ వస్తువులను విసిరి వేయడం వల్ల వన్య మృగాలు వాటిని తిని అనారోగ్య పాలవుతున్నట్లు వస్తున్న వార్తలను గుర్తు చేశారు కావున అందరూ కూడా పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత మరియు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత గారు మరియు అడవి అధికారులు విజయ్ రాజు కుమార్, బాల కిష్టమ్మ గారు న్యాయమూర్తులు కోర్టు సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...





**- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య తో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన మనుగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం.కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యత గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉంటుందని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు.ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శుభ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు. అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి ఇంకుడుగుంటలు ఉండాలని అన్నారు.అనంతరం అధికారులు,ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు మున్నగువారు పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్, యాదయ్య,వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి, నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,వనపర్తి సీఐ, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు,స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు,సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్, శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారు కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మ్‌లో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ వంటి సమస్యలు నోటీసులు జారి చేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)ప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ సరిగ్గా చేయాలని, రోజువారీగా రికార్డులు నవీకరణ చేయాలని ఆదేశించారు.

# పెద్దాపూర్ ,కోనేటివాడలో భూభారతి రెవెన్యూ సదస్సు



వెల్దండ (నిజం చెపుతాం)జూన్ 5:వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, కోనేటివాడ గ్రామాల్లో గురువారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వారసత్వం, సాదా బైనమా, బహుమతి, రిజిస్ట్రేషన్ కొనుగోలు, మిస్సింగ్ సర్వే నంబర్లు, విస్తీర్ణం సవరణ, కోర్టు కేసులు వంటి అనేక భూపరమైన సమస్యలకు దరఖాస్తుల ద్వారా పరిష్కరిస్తామని ఆర్డిఓ సభావాత్ శ్రీను, వెల్దండ తాసిల్దార్ కార్తీక్ కుమార్ రైతులకు వివరంగా తెలియజేశారు. ఈ సదస్సులో ఉప తహసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ ఐ లు శంకర్, శైలజ,సిబ్బంది దయాకర్, సిద్దయ్య, సహదేవ్, గణేష్, గంగాధర్, మహేష్,రమేష్, స్వరూప, మల్లేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వరి తూకం చేసి మిల్లుకు తరలించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)వరి కొనుగోలు కేంద్రాల్లో తాలు, తేమ చూసుకొని నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే తూకం చేసి మిల్లులకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామ ఐ.కే.పి సెంటరును కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఇంకా ఎంత వడ్లు ఉన్నాయి, వాటి తేమ శాతం ఎంత ఉంది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. వడ్లు కొనుగోలు చివరి దశకు చేరుకుందని, తేమ వచ్చిన వడ్లను తూకం చేసి లారీల్లో నింపుతున్నట్లు నిర్వాహకులు చెప్పారు. తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, పెబ్బేరు తహసిల్దార్ పి. మురళి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివేకానంద అన్న కెంటీన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషన





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 5 :-నేడు కాకినాడ మునిసిపల్ కమిషనర్ వివేకానంద అన్న కెంటీన్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కెంటీన్‌లోని పారిశుధ్య పరిస్థితులు, ఆహారం సమయానికి అందించబడుతున్నదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారుకమీషనర్ స్వయంగా అక్కడి ప్రజల అభిప్రాయాలను సేకరించి, ఆహార నాణ్యతపై ప్రజలతో చర్చించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తక్కువ ధరకు మంచి నాణ్యత కలిగిన ఆహారం అందుబాటులో ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ అధికారులను పరిశుభ్రత మరియు సమయానుకూలంగా ఆహారం పంపిణీ ప్రక్రియ మరింత మెరుగుపరచాలనీ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలనీ ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట కాంటీన్ నిర్వాహకులు, నోడల్ ఆఫీసర్లు, నగరపాలక సంస్థ సానిటరీ సువరవైజర్ నాయుడు, ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వి చరణ్, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్య రాజు, పర్యవేక్షక ఇంజినీరు వెంకట్రావు ఉన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలలో హెల్త్ సెక్రటరీలు, ఇన్స్పెక్టర్ నిర్లక్ష్య వైఖరి వినాడాలి





కాకినాడ, జూన్ 3 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడలో 14వ సర్కుల్లో,12 సర్కుల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల హెల్త్ సెక్రటరీలు, ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గత మే నెల లో మండుట సైతం లెక్కచేయకుండా పూర్తి స్థాయిలో పనిచేసిన ఎఫ్ ఆర్ ఎస్ తీయడంలో, మస్టర్లు వేయడంలో, బిల్లులు పెట్టడంలో సచివాలయ హెల్త్ సెక్రటరీలు ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, కార్మికులకు సీయల్స్ అమలు చేయడం లేదని,వారి సకాలంలో హాజరు కావడం లేకవారి నిర్లక్ష్యం కారణంగా కార్మికులు పూర్తిస్థాయిలో జీతాలు పడకుండా సగం సగం మాత్రమే పడ్డాయని, మస్తరుల వేయడంలో అలసత్వం వహిస్తు విధులు నిర్వహిస్తున్నారని వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రసాద్ అన్నారు. మరలా బిల్లులు పెడతామని చెప్పిన ఆ బిల్లులు ఎప్పటికీ వస్తాయో నగర పాలక సంస్థమున్సిపల్ కార్యాలయం చుట్టూ చుట్టూ తిరిగి తిరిగి కార్మికుల కాళ్ళు అరిగిపోతున్నాయని ఆయన అన్నారు. మొదట 14వ సర్కిల్ వద్ద నిరసనలు చేసి అనంతరం నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేసామని అనంతరం అడిషనల్ కమిషనర్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జనిపల్లి అప్పన్న, లక్ష్మణ్, మున్నా, శ్రీను, అప్పన్న, 14వ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలి

**- జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తీవ్రత చేస్తాం**

**- 12 గంటల పని పెంపుపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రకటన..**



కాకినాడ,జూన్ 5 (నిజం ప్రతినిధి): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 12 గంటల పని పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం ఏఐటియుసి జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఖండిస్తూ గురువారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేస్తారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మొదలెట్టిందని, అధికారంలోకి రాగానే కార్మికుల పని గంటల పై మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలకు, బడా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉండేందుకే నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయుటకు ముందుకు వెళ్తుందని, 8 గంటల పని దినాలు అమలు పోరాడిస్తాదించుకున్నామని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఈ రాష్ట్రంలో 12 గంటల పని దినాలు పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకుంటే జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. కార్మిక పక్షపాతి అని చెప్పుకుంటూ నే మరోపక్క కార్మికులపై తుదిబండ మోపే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దుందుడికి చర్యగా పాలన కొనసాగిస్తున్నారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం పూర్తి కాగానే కార్మికులపై వేటు తగదని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక, కూలి పనులు చేసుకునే వారికి సొంత రాష్ట్రంలో పనులు లేక వలసలకు వెళ్లిపోతున్నారని ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అని ఆయన అన్నారు. మరొకపక్క నిత్యవసర అధిక ధరలు రోజురోజుకు పెంచుతున్నారని, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, అనేక రకాలుగా పన్నులు విధిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారని,ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 12 గంటలు పని పెంపు ఆలోచన తక్షణమే విరమించుకోవాలని, ప్రజా ప్రతినిధులు పని గంటలు పెంపుపై పునరాలోచన చేసి క్యాబినెట్లో లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించి రద్దు చేయాలని ఆయన అన్నారు.

# అపోలోలో అరుదైన శస్త్ర చికిత్స...





**- చేప ముల్లు గుండె వద్ద ఇరుక్కున్న మహిళ ప్రాణాన్ని కాపాడిన వైద్యులు..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 5: -కాకినాడ నగరంలో ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి ఒక మహిళ ప్రాణాన్ని కాపాడారు. సుమారు నాలుగు గంటలపాటు వైద్యులంతా శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. అన్న వాహిక నుండి చొచ్చుకుని గుండె పెద్ద నరంలోనికి చొచ్చుకున్న చేప ముల్లును తీశారు. ఈ విధంగా బహుశా జాతి స్థాయిలో ఈ తరహా కేసు రెండు మూడు కంటే ఎక్కువ ఉండవని ఆ వైద్యులు తమ అభిప్రాయాలను గురువారం అపోలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సంవత్సరం చికిత్స సంబంధించి వైద్యులు వై శివరామకృష్ణ, పి నాగేశ్వరరావు, జి వంశీ చైతన్యలు వివరించారు. బిక్కవోలుకు చెందిన 54 ఏళ్ల జంపా మంగయ్యమ్మకి అన్నవాహిక ద్వారా చేప ముల్లు గుండె వద్దకు చేరిందన్నారు. ఆమెకు వివిధ పరీక్షలు నిర్వహించి చేప ముల్లు గుండె దగ్గర చొచ్చుకుని ఉండడం గమనించామన్నారు. ఇది చాలా తరహాగా శస్త్ర చికిత్స చేసి తొలగాల్సిన ప్రక్రియ అంటూ ఆమె బంధువులకు వివరించామన్నారు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయకుండా, చాతీ ఎముకలకు నష్టం కలిగించకుండా సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకుని ఈమెకు గుండె వద్ద ఇరుక్కుని ఉన్న చేప ముల్లును తొడల దగ్గర నుంచి గొట్టం ద్వారా ట్రేవర్ ప్రొసీడర్ అనే విధానంలో చికిత్స నిర్వహించి తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఆమె కోరుకుంటున్నారని త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు శివరామకృష్ణ, నాగేశ్వరరావు, వంశీ చైతన్యలు తెలిపారు. శస్త్ర చికిత్స చేయించుకున్న మంగయ్యమ్మ కుమారుడు దీనికి సంబంధించిన కారణాలను వివరించారు. సుమారు పదిరోజుల క్రితం సెల్ ఫోన్లో మాట్లాడుతూ చేప కూరతో భోజనం చేసిందన్నారు. అప్పుడు గొంతులో చేప ముల్లు ఇరుక్కుంది అంటూ కడుపుబ్బర (గ్యాస్టిక్) సమస్యలు ఉన్నాయనుకొని స్థానిక వైద్యులను కలిసి చెప్పగా వారు మందులు రాశారన్నారు. అయినా ఎంతకీ తగ్గకపోవడంతో ఆ వైద్యులు కాకినాడ అపోలో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు నిర్వహించాలని చెప్పడంతో తీసుకొచ్చామన్నారు. అపోలో ఆసుపత్రి వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తామని చెప్పగా తాము అంగీకరినట్లు మంగయ్యమ్మ కుమారుడు చెప్పారు. కష్ట సాధ్యమైన శస్త్ర చికిత్సను నిర్వహించి మహిళ ప్రాణాలు కాపాడిన వైద్యులను అపోలో ఆసుపత్రి సిఓఓ ఆర్ఆర్ రెడ్డి, సిబ్బంది అభినందించారు.

# భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం...

## బాపట్ల జిల్లాలో అంతర్జాతీయ పర్యావరణ

**- దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మరియు జిల్లా కలెక్టర్**



బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల సూర్యలంక నగరవనంలో మొక్కలు నాటిన ఎంపీ. తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి ఇతర ఉన్నతాధికారులు - పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.. కలెక్టర్ వెంకట మురళి,భవిష్యత్తు తరాల కొరకు పర్యావరణాన్ని కాపాడుకోవాలి,ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణానికి ముప్పు, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వాలి.. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్... ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం...

**- జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్**



ఆదోని జూన్ 5( నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం ముందు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మొక్కను నాటారు.వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.








**- అందించవలసిన బాధ్యత అందరి పైన ఉంది**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ జూన్ 5 (నిజం ప్రతినిధి):భవిష్యత్ తరాలకు మేలు చేకూర్చాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారుప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ అటవి శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జిల్లా అటవీ శాఖ అధికారి డి రవీంద్రనాథ్ రెడ్డి ఇతర అధికారులు హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆర్ఎంసి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనపర్తి మండలం రామవరం జిల్లా పరిషత్ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం, పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన వాటర్ పెయింటింగ్ చిత్రాలను తిలకించి డ్రాయింగ్ టీచర్, విద్యార్థులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీ తదితరులు ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..జిల్లాలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. కాకినాడను ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అత్యంత ఆవశ్యకమని అని అయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లక్ష ఎభై వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. 1972 జూన్ 05 నుంచి పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణం పెన్షన్ దారులకు ప్యారడైజ్ గా గొప్ప కీర్తి ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలను గమనిస్తే గతంలో ఏమాత్రం అభివృద్ధి లేని నగరాలు పర్యావరణానికి సంబంధించి చిన్న చిన్న మార్పులు చేసుకోవడంతోఇప్పుడు ఆ నగరాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నేటి నుంచి మనం నివసిస్తున్న ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన తెలిపారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ.బిందు మాధవ్ మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ జనరేషన్లు మారుతున్న తరుణంలో పరిశుభ్రత, ప్రకృతి పట్ల మనలో మార్పు రావాలని ఆయన కోరారు. మన దైనందిన జీవితాల్లో చిన్న చిన్న అలవాట్లను మాకు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి దహనం చేస్తుందని ఆయన తెలిపారు.శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ "ప్రకృతి మీద మనకున్న హక్కుతో పాటు, దానిని పరిరక్షించే బాధ్యత మరింత ఎక్కువ ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్ధ చర్యల వల్ల పర్యావరణ పరిస్థితులు మెరుగుపడుతున్నాయని ఆమె తెలిపారు. జిల్లా అటవిశాఖ అధికారి డి. రవీంద్రనాద్ రెడ్డి మాట్లాడుతూ, వనవృక్షాలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూఎన్ఏ ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే నినాదం ఇచ్చిందన్నారు. దీని కనుగుణంగా జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో పనిచేసి ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడ్డ మడ అడవులు కారణంగానే కాకినాడ పట్టణం సురక్షితంగా ఉంటుందన్నారు. పర్యావరణం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకుని భవిష్యత్ తరాలకు సహజసిద్ధంగా లభ్యమయ్యే ప్రకృతి వనరులను అంది వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. విష్ణ వర్ధన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను మానవ జీవన శైలిలో భాగంగా ఉండాలన్నారు. అనంతం అందరి చేత కలెక్టర్.. పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో నిర్వహించిన పర్యావరణ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పిల్లి గోవిందరాజులు నిర్వహించిన పప్పట్ ప్రదర్శన, వి.ఎస్.వి. రమణమూర్తి నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమామహేశ్వర రావు, ఐ.ఎమ్.ఎ అధ్యక్షుడు ఎమ్. పవన్ కుమార్, కార్యదర్శి సి.హెచ్. కిరణ్ కుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి శివకుమార్, "ఆల్ ఇజ్ వెల్" సంస్థ అధ్యక్షుడు కిషోర్ కుమార్, అటవిశాఖ అధికారులు ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్, కె. దుర్గారామ ప్రసాద్, సి.శ్రీ దీప్తి, సిబ్బంది నాగార్జున, మహేశ్వర రావు, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఆర్ఎంసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం

మచిలీపట్నం, జూన్ 5,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం బలరాముని పేట లో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా నూతనంగా నిర్మించిన ఆలయ రాజగోపురం కుంభాభిషేకాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.తొలుత గణపతి పూజా,దీక్షా ధారణ,అఖండ స్థాపన, వాస్తు పూజ,మూల మంత్ర హోమం,మహా పూర్ణాహుతి,తదితర పూజలు జరిగాయి.తదుపరి రాత్రి శ్రీ స్వామివారి శాంతి కళ్యాణం నేత్ర పర్వంగా జరిగింది.తొలుత స్వామివారికి నమక,చమకాలతో రుద్రాభిషేకం,ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది.శాంతి కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.దేవస్థానం అధ్యక్షులు దోరడ్ల హేమ ప్రకాష్ ఉత్సవాలను పర్యవేక్షించారు.ఈ కార్య క్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు గుడివాడ మెహర్ ప్రసాద్, ఉడత్తు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## నరసింహుడి సేవలో ఉత్తరాఖండ్ ఎంపీ

యాదగిరిగుట్ట, జూన్5( నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం రాజ్యసభ సభ్యుడు (ఉత్తరాఖండ్ ) నరేష్ బన్సాల్ స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి ప్రసాదము అందజేశారు.



## స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 05 (నిజం చెపుతాం)మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకొని లబ్ధిదారులు తమ స్వంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సూచించారు.నాగసాని పల్లి గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించారు. గోవిందమ్మ భర్త పేరు కుర్మయ్య ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకు లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, త్వరలోనే మిగిలిన డబ్బులు జమ చేయడం జరుగుతుందని భరోసా కల్పించారు. త్వరగా పూర్తి చేసుకొని స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని సూచించారు.



## కాకినాడ రూరల్ మండలంలో పట్టు కోల్పోతున్న పంతం..





**- ఎమ్మెల్యేని పక్కదారి పట్టిస్తున్న నాయకులెవరు..**

**- అవినీతి ఆరోపణలున్నవారికి పెద్ద పీట!**

**- పార్టీ మారితే పెద్దమనుషులవుతారా...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 5:–కాకినాడ రూరల్ మండలంలో వైసీపీ పీడ విరగడైందంటూ కార్యక్రమాలు చేసే కూటమి నాయకులు గ్రామ పంచాయతీలలో అవినీతి అక్రమాలు చేస్తున్న వారికే మొదటి స్థానం కల్పిస్తున్నారు. తూరంగి గ్రామంలో ఈ మధ్యకాలంలో ఇంటి అక్రమ నిర్మాణాలు, దొంగ ఇంటి పన్ను రసీదులు, నకిలీ వీఆర్వోల సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్లు, దేవుడికే శఠగోపం అనే అంశాలతో మాజీ ఎంపిటిసి పితాని పిర్యాదు చేశారు. దీనిపై పత్రికలలో కథనాలు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. స్వయంగా జిల్లా అధికారులే కార్యదర్శిని బదిలీ చేయాలని నిర్ణయించుకున్న ఇంకా గ్రామ కార్యదర్శికి మద్దతు పలకడం వెనుక ఏ కూటమి నాయకుడు హస్తమున్నదో తెలియడం లేదని ప్రజలు భావిస్తున్నారు. గతంలో వైసీపీలో నాయకుడిగా చలామణి పొందిన ఓ వ్యక్తి అధికారం పోగానే బిజెపిలో ఆగమేఘాల పై చేరిపోయారు. ఇటువంటి వారు పార్టీ మారితే చేసిన అక్రమాలు మాసిపోవని కూటమి నేతలు గుర్తుంచుకోవాలి.ఈయన గతంలోకాలవలు సైతం మూసేసి రియల్ ఎస్టేట్ పేరుతో ట్టి, గ్రావెల్ తరలించేశారు. స్థానిక ఎమ్మెల్యే సహకారం లేకుండా ప్రభుత్వ అనుమతులు తెచ్చుకుని సొంత లేఔట్లకు సామర్లకోట కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారు.ఈ బ్రిడ్జిని స్వామి నగర్ వద్ద ఉన్న పాత బ్రిడ్జి ప్రాంతంలో మార్చితే అందరికి ఉపయోగపడుతుంది.అలాగే వెన్నుపోటు పొడిచారంటూ ప్రచారాలు చేసుకుని వైసిపి నాయకులు గ్రామంలో అవినీతి అక్రమాలు జరుగుతున్న ప్రశ్నించడానికి కూడా వెనకాడుతున్నారంటే అసెంబ్లీలో జగనే ప్రశ్నించ లేనప్పుడు గ్రామంలో మాకెందుకు అన్నట్లు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ప్రశ్నార్ధకంగా మిగిలింది. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు అవినీతి ఉన్న అధికారులు బయటికి పంపండని చెప్పినా రూరల్ ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం. మరి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి మద్దతు పలుకుతారా లేక బదిలీ చేస్తారా అనేది ఎదురు చూడాలి.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన నిర్మల్ మున్సిపల్ ఆర్ఐ...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5 (నిజం చెపుతాం) నిర్మల్ మున్సిపాలిటీలో గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా నిర్మల్ కు చెందిన ఓ ఇంటి యజమాని ఇంటి నెంబర్ కోసం ఆర్ఐ దగ్గరకు రాగా ఆయన నాకు 6000 ఇవ్వాలని కోరడంతో ఇంటి యజమాని లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు అధికారులు మున్సిపల్ ఆఫీసులో దాడులు నిర్వహించగా ఇందులో ఆర్ ఐ సంతోష్ మరో కాంట్రాక్టర్ ఉద్యోగి బిల్ కలెక్టర్ సోయాబ్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నామని తెలిపారు ఇంకా పూర్తి స్థాయి విచారణ కొనసాగుతుందని డి.ఎస్.పి విజయ్ కుమార్ వెల్లడించారు



## సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం నాడు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె, సమావేశం ప్రారంభానికి ముందే కళ్లు తిరిగి పడిపోయారు. ఈ ఘటనతో సచివాలయ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే, మంత్రి కొండా సురేఖ ఉదయం నుంచి ఎలాంటి ఆహారం తీసుకోలేదని తెలిసింది. ఈ కారణంగానే ఆమె అస్వస్థతకు లోనై, సచివాలయంలోని తన ఛాంబర్ వద్దకు వెళుతుండగా సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయని తెలిసింది. వెంటనే అప్రమత్తమైన మంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు.ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.